# విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 03 ఏప్రిల్ 2025 8 పేజీలు


# ప్రజలపై పాల భారం

- లీటరుకు రూ.2 పెంచిన విజయా డైరీ
- సామాన్యులపై కోట్లాది రూపాయిలు భారం
- పెంచిన పాల ధరలను ఉపసంహరించుకోవాలి
- సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు
- పాల ఫ్యాక్టరీ వద్ద పెద్దఎత్తున సీపీఐ నేతల నిరసన

విశాలాంధ్ర -విజయవాడ(చిట్టినగర్): రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న పరిస్థితిలో సామాన్య ప్రజల జీవన విధానం ఆగమ్య గోచరంగా మారిన సమయంలో కృష్ణా మిల్క్ యూనియన్ పాల ధరలు పెంచి ప్రజలపై అదనంగా మరో భారాన్ని మోపింది. ప్రజల సహకారంతో గత ఆర్థిక సంవత్సం వందల కోట్లు లాభాలను అర్జించినట్లు ప్రకటించిన కొద్ది రోజుల్లోనే పాలు ధరలు పెంచడంపై పలు విమర్శలు వెలువెత్తున్నాయి. లాభాల్లో ఉన్న సంస్థ ప్రజలపై మరింత భారాలు మోపడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే వందల కోట్ల రూపాయిలు యూనియన్ నాయకుల జేబుల్లోకి వెళ్తున్నాయని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయని, మరింతగా ప్రజల సోమ్మును దోచుకునేందుకు ధరల పెంపు ప్రణాళికను రూపొందించారని పలువురు -మిగతా 2 లో ...

## మోదీ పాలనలో దేశం అధ్వానం

### సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల

విశాలాంధ్ర-తుళ్లూరు : మోదీ పరిపాలనలో దేశం అధ్వాన స్థితిలోకి దిగజారిపోయిందని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ ఆందోళన వ్యక్తంచేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ చేపట్టిన దేశ వ్యాప్త ప్రచార ఆందోళన కార్యక్రమంలో భాగంగా రాజధాని ప్రాంతమైన తుళ్లూరులో సీపీఐ శ్రేణులు బుధవారం ప్రచార ఆందోళన చేపట్టారు. ముఖ్యఅతిధిగా హాజరైన జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ 11 ఏళ్ల మోదీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ఎన్నిసార్లు పెట్రోలు ధరలు పెంచిందో లెక్కలేదని అన్నారు. మోదీ అధికారంలోకి వచ్చేనాటికి రూ.55 డీజిల్, పెట్రోల్ రూ.90, వంటగ్యాస్ రూ.450 ఉండగా నేడు పెట్రోలు రూ.110, డీజిల్ రూ.97, వంటగ్యాస్ రూ.870లకు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం -మిగతా 2 లో ...

## పోరాటాలకు సిద్ధం కండి

### సీపీఐ నాయకులు పిలుపు

విశాలాంధ్ర-నరసరావుపేట: దేశవ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా 10వ రోజు బుధవారం నరసరావుపేట 18వ వార్డు అరండల్‌పేటలో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల విడనాడాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని, కార్పొరేట్ శక్తులకి నరేంద్ర మోదీ ఊడిగం చేస్తూ రాయితీలు కల్పిస్తూ సామాన్య సామాన్య మధ్యతరగతి ప్రజలపై పెనుభారాలు మోపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని మండి పడ్డారు. కేంద్ర రాష్ట్ర -మిగతా 2 లో ...

## విద్యార్థులకు నాణ్యమైన విద్యే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-పామర్రు : విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ చేస్తున్నారని అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ -మిగతా 2 లో ...

# కదలడు..వదలడు..!

- ప్రజారోగ్యం విభాగంలో తిష్ట వేసి అక్రమ వసూళ్లు..!
- ముడుపులు ఇస్తేనే పారిశుధ్య విభాగంలో ఆప్కాస్ ఉద్యోగం..!
- కమిషనర్‌ను తప్పు దోవ పట్టిస్తున్న సదరు అధికారి
- రెగ్యులర్ సీఎంవోహెచ్ నియామకానికి కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రభుత్వాలు మారిన కార్పొరేషన్‌లో కొందరు అధికారులు బదిలీ కావటం లేదు. కార్పొరేషన్‌లో పలువురు, అధికారులు, ఉద్యోగులు, నిబంధనలు, ప్రభుత్వ అదేశాల మేరకు బదిలీ అయ్యారు. కానీ డిప్యూటేషన్‌పై వచ్చిన కొందరు అధికా రులు డిప్యూటేషన్ పూర్తి అయినా కార్పొరేషన్ ప్రజా ఆరోగ్యం విభాగంలో తిష్టవేసి లక్షలు దండుకుంటున్నట్లు చర్చ జరుగు తోంది. వీఎంసీలో తిష్టవేసిన సదరు అధికారి కదల కుండా.. వదల కుండా ఏళ్ల తరబడి పాతుక పోయి నగరంలో పారిశుధ్య విభాగాన్ని అవినీతి కంపు కొట్టిస్తూ రెగులర్ సీఎంవోహెచ్‌ను నగరానికి రాకుండా అడ్డుకుంటున్నట్లు ఓ మెడికల్ ఆఫీసర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కృష్ణాజిల్లాకు చెందిన ఓ డీఎం అండ్ హెచ్‌వో నగరపాలక సంస్థ సీఎంవోహెచ్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది. కాని ఇక్కడ నాలుగు చేతులా సంపాదిస్తూ తిష్ట వేసిన సదరు అధికారి ఆమెను అడ్డుకున్నట్లు ఆరోపణలు వినిపి స్తున్నాయి.

ప్రజారోగ్యం విభాగంలో తిష్ట వేసిన సదరు అధికారి సంతకం చేయాలన్నా, పారిశుధ్య నిర్వహణ పనుల్లో ఉద్యోగం కావాలన్నా లక్షలు కొట్టాల్సిందేనన్న చర్చ జరుగుతోంది. దీపం ఉండగానే ఇల్లు చక్క బెట్టు కోవాలన్నా పెద్దల సామెతను నిజం చేసేలా నగరపాలక సంస్థ ప్రజాఆరోగ్య విభాగంలో -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

## మోదీ పాలనలో దేశం అధ్వానం

చేశారు. గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం డీఎస్సీ అమలు చేస్తామని వాగ్దానం చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చి పది నెలలు కావస్తున్న ఇంకా డీఎస్సీని అమలు చేయకపోవడం శోచనీయమని అన్నారు. తక్షణమే డీఎస్సీ విడుదల చేసి రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, తాడికొండ నియోజకవర్గ సంఘం కార్యదర్శి కంభంపాటి దేవుని దయ, గుర్రంకొండ సత్యానందం, కుర్ర అనిల్ కుమార్, తోకల అనురాధ, బెజవాడ యాకోబు, పల్లపు సోమయ్య, మెగావత్ శివయ్య నాయక్, మల్లెల రాజా తదితరులు పాల్గొన్నారు.

## సమరశీల పోరాటాలకు సిద్ధం కండి

ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సీపీఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి వరకు దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, రైతులు, కార్మికులు సీపీఐ చేసే పోరాటాల్లో భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి ఎస్ దేవి, కాలిక దీనమ్మ, కొండమ్మ, స్వాతి, చాందిని, జ్యోతి, సంధ్య, అంకమ్మ వెంకాయమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యే ప్రభుత్వ ధ్యేయం

పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని పామర్రు మండలంలోని మండల పరిషత్ పాఠశాలల పరిధిలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశాన్ని వివరించి వారిని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. జిల్లా కలెక్టర్ పామర్రు మండలంలోని అరండల్ పేట-1,2 , కొత్తపేట, నడిచెరువు, పెదమద్దాలి, అంబేద్కర్ కాలనీ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, ఫౌండేషన్ ప్లస్ బాలుర బాలికల పాఠశాలలను పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా తో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి పివిజె రామారావు, ఉపవిద్యాధికారి పద్మారాణి, ఎంఈఓ పద్మవాణి , ఉపాధ్యాయురాలు మృదుల తదితర అధికారులు పాల్గొన్నారు.

## కదలడు..వదలడు..!

తిష్ట వేసిన సదరు అధికారి హోదా ఉండాగనే దండు కొంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. నగరపాలక సంస్థ ప్రజా ఆరోగ్య విభాగంలోని కొందరు కార్మికులు పలు కారణల వల్ల గతేడాది, ఈఏడాది కలిపి దాదాపు 50 మందికిపైగా పారిశుధ్యంలో పనిచేస్తున్న అఫ్కాస్ కార్మికులు మరణించినట్లు తెలిసింది. చని పోయిన వారి(అప్కస్) కుటుంబ సభ్యులకు ఉద్యోగాలివ్వాలని మేయర్ మునిసిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఆమె ఆదేశాలను అదునుగా చేసుకొని మరణించిన పారిశుధ్య కార్మికుల కుటుంబాల నుంచి లక్షల్లో ముడుపులు ఇచ్చిన వారికే ఉద్యోగాలు ఇచ్చే విధంగా సర్వం సిద్ధం చేసినట్లు సమాచారం. ఇందుకు పారిశుధ్య విభాగంలోని ఓ ప్రధాన అధికారి లోపాయికారీగా ఒప్పందం కుదుర్చుకున్నట్లు విస్వసనీయ సమాచారం. పారిశుధ్య విభాగంలో దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్న పారిశుధ్య కార్మికులను విధుల్లోకి తీసుకోవాలంటే ఇఎస్ఐ హాస్పటల్ నుంచి సర్టిఫికెట్ ఉన్న వారిని మాత్రమే విధుల్లోకి తీసుకోవాల్సి ఉంది. కాని కొందరు కార్మికులు ఆయా డాక్టర్ల వద్ద నుంచి తెచ్చిన సర్టిపికెట్లు చెల్లవనే నెపంతో వారి వద్ద నుంచి లక్షల్లో కాసులు వసూలు చేసినట్లు సదరు అధికారిపై బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. శానిటేషన్ ఇన్స్‌స్పెక్టర్లను మార్చేందుకు లక్షల్లో కాసులు తీసుకోవటం, కమర్షియల్ ప్రాంతాలకు బదిలీ చేస్తే భారీగా దండుకుంటున్నట్లు పలువురు చెబుతున్నారు. ఆయన దృష్టి అంతా కాసులపైనేగాని, పారిశుధ్యంపై లేదని, ఆయన అవినీతి అక్రమాలు యధేచ్చగా కొనసాగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. సదరు అధికారి డీప్యూటేషన్ కాలం పూర్తికావటంతో వీఎంసీలో రెగ్యులర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉండేలా కృషి చేయాలని కౌన్సిల్ ఏక గ్రివంగ తీర్మానం చేసింది. కౌన్సిల్ తీర్మానాన్ని గౌరవించి రెగ్యులర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉండేలా కమిషనర్ కృషి చేయాలని మునిసిపల్ కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

### నూతన సీఎంవోహెచ్‌ను రానిస్తారా..?

నగరపాలక సంస్థ ప్రారిశుధ్య విభాగంలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఓ ప్రధానాధికారి పైరవీల కారణంగా వీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా కృష్ణాజిల్లాకు చెందిన డీఎం అండ్ హెచ్‌వో బదిలీ అయినప్పటికీ దీర్ఘ కాలం పోస్టింగ్ కోసం వేచి ఉన్నారు. కాని సదరు అధికారి పైరవీల కారణంగా చేసేదిలేక ఇటీవలే ఆమె పశ్చిమగోదావరి జిల్లా మెడికల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించినట్లు సమాచారం. ఇక్కడ పని చేసిన మరో చీఫ్ మెడికల్ ఆఫీసర్ తిరిగి ఇక్కడకు వచ్చేందుకు ప్రయత్నించగా ఆమెనూ అడ్డుకుని రానీయకుండా అంతా తానై చక్రం తిప్పుతూ నాలుగు చేతులా సంపాదిస్తూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరం పరువును మంటగలుపుతున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సదరు అధికారిన నగరం నుంచి సాగనంపి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి ఉత్తమ ర్యాంకు వచ్చేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# కమ్యూనిస్టు సైనికుడు అంజిరెడ్డి మృతి

### నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు

**విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్):** సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శీలం అంజిరెడ్డి (78) బుధవారం ఆకస్మిక మృతి చెందారు. 1976లో పార్టీలో చేరిన ఆయన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విస్తరణకు తన వంతు కృషి చేశారు. వృత్తి రీత్యా మిల్క్ ప్రాజెక్ట్‌లో మార్కెటింగ్ సేల్స్ సూపర్వైజర్‌గా పనిచేశారు. కృష్ణా మిల్క్ యూనియన్‌లో ఆంధ్రప్రదేశ్ డైరీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పదవిలో కొనసాగారు. కార్మికులకు తలలో నాలుకలా ఉండే అంజిరెడ్డి కార్మికుల సమస్యలపై స్పందించి మంచిగా పనిచేయడంతో కార్మికులకు మరింత చేరువయ్యారు. ఉద్యోగ పదవీ విరమణ అనంతరం సుమారు రూ.60వేలు పెన్షన్ తీసుకుంటున్నా అప్పటికీ, పార్టీ సాహిత్యంపై అంకితభావంతో పార్టీ దినపత్రికైన విశాలాంధ్ర పత్రికను విద్యాధరపురం, భవానీపురం ప్రాంతాలలో 60 సంవత్సరాల వయసులో కూడా సైకిల్‌పై ఇంటింటికి పంపిణీ చేసేవారు. కళారూపాలపై మక్కువ తో ప్రజానాట్యమండలిలో కూడా పనిచేశారు. రాజకీయాలలో కుటుంబంలోని వ్యక్తులు ఒకరు ఒక పార్టీలో ఉంటున్న రోజుల్లో అంజిరెడ్డి ఇద్దరు కుమారులు ఏఐఎస్ఎఫ్‌లో పనిచేశారు. దురదృష్టవశాత్తు ఇటీవల వారు మరణించారు. పెద్ద కోడలు శంకరమ్మ పాత 3వ డివిజన్‌లో పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్పఓట్లతో ఓటమి చవిచూశారు. అంజిరెడ్డి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి, కార్మిక వర్గానికి తీరనిలోటని, 45వ డివిజన్ కబేలా సెంటర్ వద్ద స్వగృహంలో మరణించిన వార్త తెలియగానే సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మృతదేహంపై పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర పార్టీ సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు ఓర్సుభారతి, బుద్దే రాజా, సింగరాజు సాంబశివరావు, నాయకులు కుర్రా శివకుమార్, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్ పిచ్చయ్య, నగర అధ్యక్షులు నజీర్, నాయకులు వెంకట నారాయణ, బురా రామకృష్ణ, ఆకుల ఏసు, బాపనపల్లి వీరాంజనేయులు, రవి, యర్రసాని జోసఫ్, ఏ వీ రంగారావు, కొండ, పి.రాణి, పి.తవుడమ్మ నాయకులు కార్యకర్తలు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

### నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్

పార్టీ సీనియర్ నాయకుడు శీలం అంజిరెడ్డి మృతదేహానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ నివాళులు అర్పించారు. చిన్ననాటి నుంచి అంజిరెడ్డితో ఉన్న స్నేహసంబంధం స్మృతులు, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను పలువురితో పంచుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ప్రజలపై పాల భారం

విమర్శిస్తున్నారు. సామాన్యుడుపై వివిధ రకాల భారాలు పడటంతో కుటుంబ పోషణ భారమైన నేపథ్యంలో పాలకమండలి తీసుకున్న పాల ధరలు పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సామాన్య ప్రజలకు అందుబాటు ధరలలో ఉండే విధంగా చర్యలు తీసుకుని వివిధ ఉత్పత్తులను తీసుకువచ్చే ప్రణాళికలు రూపొంది సంస్థ పురోగతికి కృషి చేయాలని పలువురు సూచిస్తున్నారు. నిత్యం ప్రజా సమస్యలపై ముందుండి పోరాడే సీపీఐ పాల ధరలు పెంపుపై నిరసన గళం విప్పేందుకు రోడ్డెక్కింది.. సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని పాల ఫ్యాక్టరీ వద్ద తనదైన శైలిలో సామాన్యుల పక్షనా ఎర్రజెండాలు చేతపట్టుకుని పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేసింది. పెంచిన పాలు ధరలు ఉపసహరించుకోవాలని సమితి నేతలు చేసిన నినాదాలతో హోరెత్తించారు. అనంతరం నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.200 కోట్లు లాభం వస్తే, విజయ డయిరీ వినియోగదారులకు పాల ధరలను లీటర్ రూ.2 చొప్పున పెంచి, వందల కోట్ల భారాలు వేయటం ఎంతవరకు సబబుకాదన్నారు. కృష్ణామిల్క్ యూనియన్ 1,50వేల పాడి రైతుల కుటుంబాలతో 6 దశాబ్దాలుగా గ్రామాలలో సేవలందిస్తుందన్న ప్రచారం ఊదరగొడుతుందన్నారని పేర్కొన్నారు. గత సంవత్సరం ఏప్రిల్ లో లీటర్ రూ. 2 పెంచి, 6 నెలలకొకకసారి పాల రేట్లను పెంచి నిసిగ్గుగా భారాలు వేస్తుందని దుయ్యబట్టారు. ప్రభుత్వాలు పాడి పరిశ్రమలకు సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాల్సి ఉందన్నారు. పరిశ్రమ నిర్వాహకులు నిత్యవస సరుకుల ధరలు పెరిగాయన్న పేరుతో పాలవినియోగదారులపై ధరల భారాలు వేయటం దుర్మార్గమన్నారు. మంగళవారం పాల ధర పెంచగానే, హోటల్స్ లో టీ ధరలను పెంచేశారని, చైన్ సిస్టం మాదిరిగా పాలతోపాటుగా పాల ఉత్పత్తులపై ఈ భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణా మిల్క్ యూనియన్ సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి 1200 కోట్ల రూపాయలు లాభాలు గడించాలనే లక్ష్యంతో ఉన్నారనటంలో వాస్తవం లేదా...? అని ప్రశ్నించారు. మరింత లాభాలు వచ్చే సంస్థ, ఎందుకు ప్రజలపై భారాలు వేయటానికి పూనుకుంటుందో చెప్పాలన్నారు. కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా తప్పుపడుతుందన్నారు. వినియోగదారులపై వేసే భారం సరైనదికాదని, వచ్చిన లాభాలతో ప్రొడక్ట్స్ పెంచుకోవచ్చు, పాలు సేకరణ పెంచటంతో, ప్రజలకు మరింత చేరువు కావోచ్చని సూచన సీపీఐ చేస్తుందన్నారు. పాడి పరిశ్రమ శాఖ మంత్రి అచ్చం నాయుడు స్పందించాలని, సంస్థను పరిరక్షించాలని కోరారు. ప్రజలపై పడిన పాల ధరల భారాలను టీడీపీ, జనసేన, బీజేపీ (ఎన్ డి ఏ రాష్ట్ర ప్రభుత్వం) నైతిక బాధ్యత వహించాలని, తక్షణమే పెంచిన పాల ధరలను ఉపసంహరించాలని సీపీఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడయ్య, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు డీ వీ రమణబాబు, తూనం వీరయ్య, కే నాగేశ్వరరావు, సింగరాజు సాంబశివరావు, డివిజన్ కార్యదర్శిలు కుర్ర శివయ్య, ఆర్ మైకేల్, కె వెంకటేశ్వరరావు, బోరా రామకృష్ణ, పగిడికత్తుల రాము, మురుగేషన్ రాము, బెవర శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, సభ్యులు శ్రీరామ్ రవి, యేసు, 'పిఎన్ఎం' ఎస్ కె నజీర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయి కుమార్, అమీర్, సిద్ధిక్, మారుతి, సూరిబాబు, ఎలమంద, రామారావు, ఓర్సు భారతీ, చింతాడ పార్వతి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని రాజ్యాంగ రక్షణ దినంగా ప్రకటించాలి

**-డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులను ప్రభుత్వమే నిర్వహించాలి**

**-దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి డిమాండ్**

**విశాలాంధ్ర- విజయవాడ :** భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతిని రాజ్యాంగ పరిరక్షణ దినంగా ప్రభుత్వం ప్రకటించాలని దళిత హక్కుల పోరాట సమితి( డిహెచ్‌పిఎస్ ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు జె వి ప్రభాకర్, కరవది సుబ్బారావు, బుట్టి రాయప్పలు ఒక సంయుక్త ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించే బాబు జగజీవన్ రామ్ జయంతిని, అలాగే 11వ తేదీన నిర్వహించే మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని, 14వ తేదీన నిర్వహించే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వమే ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డిహెచ్‌పిఎస్ శ్రేణులు మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## తాగునీటి సమస్య పరిష్కరించాలి

**విశాలాంధ్ర-ఘంటసాల:** మండల కేంద్రమైన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి డి. సుబ్బారావు అధ్యక్షన తాగునీటి సమస్యపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ 22 గ్రామ పంచాయతీలలో గల 452 చేతిపంపులలో 31 పంపులు రిపేర్లు వీటిని 3 రోజులలో ఉపయోగం లోకి తీసుకురావాలన్నారు, గ్రామ, పంచాయతీలలో అన్నీ బావులను ఎల్లవేసి శుభ్రపరచాలన్నారు. సమావేశంలో వచ్చిన దేవరకోట, లంకపల్లి గ్రామపంచాయతీలలో త్రాగునీటి సరఫరా సమస్యలపై ఆ రెండు గ్రామపంచాయతీలను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుగుణ కుమారి, విస్తరణాధికారి (పి.ఆర్ అండ్ ఆర్.డి) కే వెంకటేశ్వరరావు తో సందర్శించి సమస్యను పరిష్కరించుటకు నిధులు కేటాయింపుగాను అంచనా తయారు చేయాలని ఎంపీడీవో సూచించారు. గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇసుక తరలింపుపై అధికారుల దాడులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలం మీదుగా అనుమతులు లేకుండా తరలిపోతున్న ఇసుక రవాణాపై విస్సన్నపేట మండల అధికారులు దృష్టి సారించారు. రెవిన్యూశాఖ అధికారులు కొద్దిరోజుల క్రితమే ఇసుక తరలిస్తున్న రెండు లారీలు, సుమారు 20 క్యూబిక్ మీటర్ల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. తాజాగా విస్సన్నపేట పోలీసులు మరో రెండు టిప్పర్లలో ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నారు. వీటిపై వాల్టా యాక్టు ప్రకారం కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.రామకృష్ణ ప్రకటించారు.

## పారిశుద్ధ్య మహిళా కార్మికులను అగౌరవపర్చొద్దు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పారిశుద్ధ్య మహిళా కార్మికులను అగౌరవ పర్చవద్దని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దే రాజా అన్నారు. బుధవారం 25వ డివిజన్ శానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగులో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహిళా కార్మికులను అగౌరవ పరిస్తే కార్మిక చట్టాలు, మహిళా చట్టాలు, మానవ హక్కుల చట్టాలున్నాయని గుర్తు చేయాల్సి వస్తుందని తెలిపారు. పని భారం పెరిగి కార్మికుల సంఖ్య తక్కువగా ఉన్నా కూడా కార్మికులు ఎదురు మాట్లాడకుండా పనులు చేస్తున్నారన్నారు. పెరుగుతున్న నగర జనాభా, పెరుగుతున్న నగర విస్తరణకు అనుగుణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. ప్రస్తుతం ఇద్దరు చేయాల్సిన పనిని ఒకరి చేత చేయిస్తూ పని భారం పెం చుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్ మాట్లాడుతూ మహిళా కార్మి కుల వెనుక ఏ జ్యూసి ఉన్నదని మరువొద్దని, కార్మికులను అగౌరవపరిస్తే యూనియన్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

## పెన్షన్ సొమ్ముతో పరారైన వెల్ఫేర్ అసిస్టెంట్ అరెస్ట్

విశాలాంధ్ర-కంచికచర్ల: పెన్షన్ సొమ్ముతో పరారైన కంచికచర్ల-3 సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ తోట తరుణ్ కుమార్‌ను కంచికచర్ల పోలీసులు అరెస్టు చేశారు. కంచికచర్ల పోలీస్ స్టేషన్లో బుధవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఎస్ఐ బి రాజు మాట్లాడుతూ మంగళవారం రాత్రి తరుణ్‌కుమార్‌ను అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకున్నామన్నారు. శనివారం సాయంత్రం పెన్షన్ లబ్దిదారులకు ఇవ్వాల్సిన డబ్బులతో తన స్వగ్రామమైన గంపలగూడెం మండలం పెనుగోలను వెళ్లిన తరుణ్ మంగళవారం తిరిగి కంచికచర్ల రాలేదు. పింఛను పంపిణీ ప్రారంభించకపోవడంతో అధికారులు ఆరా తీశారు. ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో ఆయన స్వగ్రామమైన గంపలగూడెం మండలం పెనుగోలనులో వాకబు చేశారు. కంచికచర్ల ఎంపీడీవో లక్ష్మీకుమారి విషయాన్ని ఉన్నతాధికారులకు తెలపడంతోపాటు కంచికచర్ల పోలీసులకూ ఫిర్యాదు చేశారు. తరుణ్ వద్ద రూ.4.58 లక్షల పింఛను సొమ్ముతోపాటు మరో ఉద్యోగి పంపిణీ కోసం అప్పగించిన నగదు రూ.2.92 వెరసి 7.5 లక్షల రూపాయలు అతని వద్ద ఉన్నాయి. ఫిర్యాదు అందుకున్న కంచికచర్ల ఎస్ఐ బి రాజు మంగళవారం రాత్రి తరుణ్ తన స్వగ్రామానికి చేరుకున్నాడని గుర్తించి అతని ఇంటికి చేరుకుని అరెస్టు చేశారు. అతని వద్ద కేవలం 28 వేల రూపాయలు మాత్రం లభించినట్లు ఎస్ఐ తెలిపారు. తన వద్ద ఉన్న పెన్షన్ లబ్దిదారుల సొమ్ముతో చరవాణిలో అంతర్జాల యాప్ డఫా బెట్‌లో క్యాసినో ఆడినట్లు పోలీసులు గుర్తించారు. పింఛన్ సొమ్ముతో పరారైన తరుణ్‌పై కేసులు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సరదాలకు వ్యసనాలకు జూదలకు పెన్షన్ దారుల సొమ్ము ఉపయోగించడంతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసమే పునర్వ్యవస్థీకరణ

## కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర-బంటుమిల్లి : ప్రాథమిక పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో తరగతికో ఉపాధ్యాయుడు చదువు నేర్పించడంతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని చినపాండ్రాక, పెదతుమ్మిడి, కామాక్షిపురం గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వేసే పునాది బాగుండాలని, అదే వారి మంచి భవిష్యత్తుకు దారి చూపుతుందన్నారు. ఈ పర్యటనలో కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి పివిజె రామారావు,రెండు మండలాల ఎంఇఓ త్రిపుర సుందరీ దేవి, అధికారులు ఉన్నారు.

**పెదపారుపూడిలో...**

ప్రాథమిక పాఠశాలల పునర్వి వ్యవస్థీకరణలో భాగంగా మండలంలోని మహేశ్వరపురం, భూషణగుళ్ళ గ్రామాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాలు బుధవారం సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ప్రాథమిక విద్య నుండి ప్రతి సబ్జెక్టులో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ప్రతి సబ్జెక్ట్ కు ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా పాఠశాలలను పునర్వ్యవస్థీకరణ చేసి విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ పివిజె రామారావు, గుడివాడ ఆర్డీవో బాలసుబ్రమణ్యం, ఎంఈఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**గుడ్లవల్లేరులో...**

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయంగా పాఠశాలల పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ జిల్లాలోని గుడ్లవల్లేరు మండలంలో సుడిగాలి పర్యటన చేసి మండల పరిషత్ పాఠశాలల పరిధిలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశాన్ని వివరించారు. మండలంలోని చంద్రాల, సింగలూరు గ్రామాలలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి అక్కడ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. వారిలో ఉన్న అపోహలను తొలగించేందుకు కృషి చేశారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాధికారి పివిజె రామారావు, గుడివాడ ఆర్డిఓ బాల సుబ్రహ్మణ్యం, ఉపవిద్యాధికారి పద్మారాణి, ఎంఈఓ లు, తదితర అధికారులు మరియు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గుమ్మడి వెంకటరత్నంకు కన్నీటి వీడ్కోలు

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ, రైల్వే ప్రజా నాట్యమండలి నాయకులు గుమ్మడి వెంకటరత్నం భౌతికకాయాన్ని ఎర్రజెండాలతో అలంకరించి ఆయన నివాసం నుంచి పెద్దఎత్తున నినాదాలతో దహనసంస్కారాల కోసం కృష్ణానది తీరంలో ఉన్న స్మశానవాటికకు బుధవారం కన్నీటి వీడ్కోలు పలికి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరత్నం భార్య జి రామలీల, కుమారులు రవి, తాతాకృష్ణలతో పాటు, సీపీఐ రాష్ట్ర నాయకులు సీహెచ్ కోటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి బుద్ది రమేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కన్నా వెంకటేశ్వరరావు, పెయ్యల వెంకటేశ్వరరావు, ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు యస్ మైసూరు, బి వెంకటేశ్వరరావు, కె రామకోటయ్య, బివి నాగేశ్వరరావు, వేణు, హరి, ఏలియారాజు, స్థానిక పెద్దలు జాస్తి గోపాలకృష్ణ, పెదర్ల రవి, జి వెంకట్రావు, చెరుకూరి యుగందర్, కంచర్ల శివరామప్రసాద్, చెరుకూరి అప్పారావు, సీహెచ్ రామకృష్ణ, కె యల్లమందరావు, వి దివ్యానందం, జి సాంబశివరావు తదితరులతో పాటు బంధువులు, మిత్రులు, సీపీఐ, టీడీపీ, వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 'పల్లె పండుగ' రోడ్ల నిర్మాణం

విశాలాంధ్ర-కూచిపూడి: గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా మౌలిక భౌతిక వసరుల ఏర్పాటుతో గ్రామాల్లో సౌకర్యాలను మెరుగుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మొవ్వ మండలం రాజా గ్రామంలో గత ఏడాది నవంబర్లో భూమి పూజ చేసి శంకుస్థాపన చేసి, రూ.42 లక్షలతో ఏర్పాటు చేసిన 9 అంతర్గత రహదారులు ప్రారంభించారు. సర్పంచ్ కొడాలి భవాని, మండల అధ్యక్షుడు లింగమనేని రామ లింగేశ్వరరావు, నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు తాతా నారాయణరావు పాల్గొన్నారు.

## లాక్మే ఫ్యాషన్ వీక్‌లో మ్యాక్స్ ఫ్యాషన్ ఆరంగేట్రం

విశాలాంధ్ర-విజయవాడ: ప్రముఖ ఫ్యాషన్ డెస్టినేషన్‌గా పేరుగాంచిన లాక్మే ఫ్యాషన్ వీక్ ఎఫ్‌డీసీఐ 25వ ఎడిషన్‌లో మాక్స్ ఫ్యాషన్ ఆరంగేట్రం చేసింది. దీనికి ప్రముఖ నటి కెల్కి కెక్లా నాయకత్వం వహించారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన రన్ వే లలో ఒకటైన హై స్ట్రీట్ స్టైల్ ని మాక్స్ ఫ్యాషన్ సరికొత్తగా లిఖించిందని మార్కెటింగ్ హెడ్ పల్లవి పాండే చెప్పారు. ప్రపంచ ఫ్యాషన్ అందరికీ అందుబాటులో ఉండే, ట్రెండ్-ఆధారిత సులభంగా ధరించగలిగే స్టైల్ ని మ్యాక్స్ ఫ్యాషన్ స్వీకరిస్తుందని ఈ రన్ వే ద్వారా చాటిచెప్పినట్లు అయిందన్నారు. ఇక మ్యాక్స్ ఫ్యాషన్ కు చెందిన సిసిలియన్ సమ్మర్ అమాల్ఫీ ఎస్కేప్ కలెక్షన్ లను ప్రారంభించడంతో, మాక్స్ ఫ్యాషన్ హై స్ట్రీట్ ఫ్యాషన్‌ను సరికొత్తగా నిర్వచించినట్లైందన్నారు. తద్వారా అందరికి నచ్చే, మెచ్చే ఫ్యాషన్‌ను లక్షలాది మందికి అందుబాటులో ఉండేలా చేసిందన్నారు. మ్యాక్స్ హెడ్ సుమిత్ బంద్నా లాక్మీ ఫ్యాషన్ వీక్ ఆకాంక్ష పై మాట్లాడారు.


**CHANGE OF NAME**

I, **PERURI SRINIVASA RAO H/O PERURI ANITHA.** Resident of H. No: 2-207, Ramalayam Street, JAGGAYYAPET, NTR District, A. P. In my **passport No. Y4154222.** my wife name was mentioned as **ANITA.** Originally my wife name is **PERURI ANITHA.** Hence I am giving affidavit for changing of my wife name as **PERURI ANITHA** in my passport.

**CHANGE OF NAME**

I, **PERURI ANITHA W/O PERURI SRINIVASA RAO,** Resident of H. No: 2-207, Ramalayam Street, JAGGAYYAPET, NTR District, A. P. In my **passport No. C4738448.** my husband name was mentioned as **SRINIVASA RAO.** originally my husband name is **PERURI SRINIVASA RAO.** Hence I am giving affidavit for changing of my husband name as **PERURI SRINIVASA RAO** in my passport.

**ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా IIవ ACJM న్యాయస్థానం విజయవాడ వారి **CC No.2157/2018, Cr. No.183/2017, U/s. 506, 509 IPC,** సూర్యారావుపేట పోలీసుస్టేషన్, విజయవాడ సిటి కేసులో ముద్దాయి అయిన **మున్నవ శ్రీధర్, తండ్రి అంకయ్య,** వయస్సు 39 సంవత్సరాలు. C/o. చౌదరి, డోర్ నెం. 162/3, హైస్కూల్ రోడ్డు, నిడమానూరు, విజయవాడ. అను వ్యక్తి గౌరవ న్యాయస్థానం నందు వాయిదాలకు హాజరు అగుటకు విఫలం అయినందున సదరు ముద్దాయికి గౌరవ కోర్టువారు ప్రకటించబడిన నేరస్థుడుగా పరిగణించినారు. కావున సదరు ముద్దాయి నెల రోజులలోపు న్యాయస్థానంలోగాని, సూర్యారావుపేట పోలీసుస్టేషన్‌లోగాని లొంగిపోవలసినదిగా తెలియజేయడం అయినది. సదరు ముద్దాయి ఆచూకీ తెలిసిన వారు **సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ 0866-2573092 లేదా సూర్యారావు ఇన్‌స్పెక్టర్ ఫోన్ : 9490617681** నెంబర్‌కు తెలియజేయవలసినదిగా కోరుచున్నాము.

**BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Ground & First floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**IA 3168/24 in SA 547/2024**
**Summons under sub section17 (1) of the Act, APPLICATION FILED UNDER SECTION 17 OF SECURITISATION AND RECONSTRUCTION OF FINANCIAL ASSETS AND ENFORCEMENT OF SECURITY INTEREST ACT, 2002**

Between:
1. Vemaiah Paddala, Door no. 5-106, Rama Nagar, Podalakur, SPSR Nellore District and another .. Applicants
And
1. M/s Cholamandalam Investment & Finance Company Limited, Rep by its Authorized Officer / Manager, Vijayawada, Krishna District - 520010, And another .. Respondents
TO :
1. M/s Cholamandalam Investment & Finance Company Limited, Rep by its Authorized Officer / Manager Pagadala Chaitanya Kumar, S/o. Srinivasa Rao, Branch Office at # 59-14-24, 1st Floor, Shanti Plaza, Gayathri Nagar, Near Benz Circle, Vijayawada, Krishna District - 520010.
2. The Authorized officer, Cholamandalam Investment & Finance Company Limited, Dare House 2, N.S.C. Bose Road, Parrys, Chennai.

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION R1 & R 2**

WHEREAS, SA 547/2024 was listed before Hon'ble PresidingOfficer/Registrar on **30-04-2025**
WHEREAS, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Securitization Application under section 17(1) of the Act (SA) with IA filed against you by challenging the actions taken by the respondent bank authorized officer against the property application along with copies of documents ete, annexed. In accordance with sub-section (1) of section 17 of the Act, you, the respondents/defendants are directed as under
.(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under the Securitisation Application.
(iii) you are restrained from dealing with of disposing of secured assets or such other assets and properties disclosed under the Securitization Application, pending hearing and disposal of the application for attachment of properties
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under the securitization applienton without the prior approval of the Tribunal.
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file a written statement, Reply with a copy thereof furnished to the applicant and to appear before presiding Officer/ Registrar on **30-04-2025** at 10:30 AM. Failing the application shall be heard and decided in your absence.

**GOLAGANA APPARAO,** B.A., B.L., Advocate
D.No. 14-333, lakshmi Nagar, Gopalapatnam, Visakhapatnam-530027

# ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ ప్రచార ఉద్యమం

విశాలాంధ్ర-కూచిపూడి : కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుండి భారతదేశంలో అన్ని రంగాల్లోనూ వెనకబడి పోతుందని దేశ ఆర్థిక వ్యవస్థ బాగుచేయలేనంతగా పతనంపై ఉందని కృష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి, ఘంటసాల మండలం చినకళ్ళేపల్లి సర్పంచ్ గుత్తికొండ రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. సర్దార్ భగత్ సింగ్94వ వర్ధంతి మార్చి 23 నుంచి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు వారి స్ఫూర్తితో 23 రోజులపాటు సీపీఐ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ప్రచార ఆందోళనలో భాగంగా 11వ రోజు బుధవారం పామర్రు నియోజకవర్గంలోని కూచిపూడి సెంటర్లో ప్రచార ఉద్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్లో దుకాణదారులకు, ప్రయాణికులకు, బాటసారులకు మోదీ దుష్ట పాలన వాస్తవాలు తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 ఏళ్ల నుంచి కేంద్రంలో కొనసాగుతున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం (ఎన్డీఏ కూటమి) ఇప్పటికి పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు లెక్కకు మించి పెంచి పేదలపై అధిక భారం మోపిందని ఆవేదనవ్యక్తం చేశారు. అలాగే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ సందాన సామాన్య ప్రజలకు నెత్తిపై విద్యుత్ చార్జీల భారం పెనుభారంగా మారిందని, విద్యుత్ రంగం లో స్మార్ట్ మీటర్లు పెట్టి సంస్కరణలు అమలు జరిపిన రాష్ట్రాలకు బహుమతులు (నజరాలు) ఎరగా చూపి, వందల కోట్లు అప్పుగా ఇచ్చి వేల కోట్ల రూపాయలు ఆయా రాష్ట్రాల ప్రజలపై భారత్ మోపుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న తమకు ప్రజాస్వామ్య లౌకిక, దేశభక్తులు, యువజన, విద్యార్థులు, కార్మికులు, రైతులు, రైతు కూలీలు, అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని, నరేంద్ర మోదీ పాలనలో జరుగుతున్న దుర్మార్గాలను ఎండగట్టాల్సిందిగాప్రజల పక్షాన పోరాడే తమకు అండగా నిలబడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా సిపిఐ సమితి సహాయ కార్యదర్శి అడ్డాడప్రసాద్, పామర్రు నియోజకవర్గ సమితి కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిచందోలు నాగేశ్వరరావు, శాఖా కార్యదర్శులు కొండా నాగేశ్వరరావు (కూచిపూడి), మోదుమూడిసద్గుణరావు (కళాయిగుంట), ఏ.ఐ.వై.ఎఫ్. జిల్లా కార్యదర్శి లంకా నాగవల్లి, ఉపాధ్యక్షులు సిద్ధా బత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.

## తరలివెళ్లిన ప్యాప్టో నాయకులు

విశాలాంధ్ర-కూచిపూడి : ప్యాప్టో యూనియన్ పిలుపుమేరకు 12వ పి.ఆర్.సి.ఐ.ఆర్, పెండింగ్ బకాయిలు, 2003 డీఎస్సీ వారికి మెమో 57 ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పెన్షనర్స్‌కు క్వాంటం ఆఫ్ పెన్షన్ పెంచడం తదితర సమస్యల సాధనకై బుధవారం ధర్నా చౌక్‌లో జిల్లాస్థాయిలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి మొవ్వ మండలం నుంచి ఎస్టీయూ, యూటీఎఫ్, ఏపీటీఎఫ్ నేతలు వెళ్లి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ధర్నాలో పాల్గొన్న నేతలలో కొంతం మాధవరావు, ఈ.వి రామారావు, వై వి శ్రీకాంత్, బి కిషోర్ బాబు, బందారు మాణిక్యాలరావు, లంకపల్లి శ్రీనివాసరావు, ఆలూరు సురేష్, కేవీ సోమేశ్వరమ్మ, ఎన్.శివలక్ష్మి, పాగోలు రమేష్‌బాబు, ఎం రవీంద్ర, వైవి శ్రీకాంత్, పి గోపాలకృష్ణ, వై వి నీలిమ తదితరులున్నారు.

## చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక బేతవోలు పార్క్ సెంటర్లో జనసేన పార్టీ చలివేంద్రాన్ని పార్టీ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ బుధవారం ప్రారంభించారు. బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ బేతవోలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం సంతోషంగా వుందన్నారు. స్థానిక నాయకులు సీతారాం, బుడమ రాజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చిదుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు పోలాసి ఉమా, పొలగాని కృష్ణా, విశ్వనాధ్, తిరుపతి, చీకటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రుణార్హతపై ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: కొద్దిరోజుల క్రితం వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు కావాలంటూ అర్జీలు దాఖలు చేసిన యువతకు బుధవారం విస్సన్నపేటలో అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. బీసీ, ఈబీసీ, కమ్మ, కాపు, రెడ్డి, బ్రాహ్మణ, క్షత్రియ, ఆర్యవైశ్య కార్పొరేషన్ల ద్వారా వీరికి రుణాలు అందించనున్నట్లు తెలిపారు. స్థానిక మండలపరిషత్తు కార్యాలయంలో ఆయా కార్పొరేషన్ల రుణాలకు 1,106మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోగా, వీరికి ప్రభుత్వం ద్వారా 63 యూనిట్లను పంపిణీ చేయనున్నట్లు తెలిసింది.

## అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం

విశాలాంధ్ర-గంపలగూడెం : విద్యార్థులు చిన్నప్పటి నుంచే పుస్తకాలు చదవడం నేర్చుకోవాలి, పుస్తకం పాట ను పఠం నం ఆనందాన్ని ఇస్తుంది అని మండల విద్యశాఖ అధికారి పివిడిఎల్. నరసింహారావు అన్నారు. ఆయన బుధవారం మండలంలోని పెనుగొలను పెనుగోలను శాఖ గ్రంధాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠ నమనం అలవాట్లను మారుస్తుంది, మన వ్యక్తిత్వాన్ని మరుస్తుందని, మన జీవితానికి మార్గనిర్దేశం అవుతుందని ఎం ఈ ఓ. నరసింహారావు తెలిపారు.

## త్వరలో టిడ్కో ఇల్లు ఇళ్ల పంపిణీ

విశాలాంధ్ర-ఉయ్యూరు : పట్టణంలో నిలిచిపోయిన టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని త్వరలో పూర్తిచేసి లబ్ధిదారులకు అందించనున్నట్లు పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నాయన మాట్లాడుతూ 2014 19 సంవత్సరాలు మధ్య తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన టిడ్కో ఇళ్ల నిర్మాణం 90 శాతం పూర్తి చేసినప్పటికీ, గత వైసిపి ప్రభుత్వం లో ఈ నిర్మాణాలు నిర్లక్ష్యానికి గురవడం వల్ల లబ్ధిదారులకు అందించలేకపోయామని రానున్న స్వల్ప కాలంలోనే నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన పేదలకు అందిస్తామని చెప్పారు. ప్రజల నుండి డ్రైన్లు, రోడ్లు తదితర అంశాలపై అర్జీలు వెల్లువెత్తడంతో వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు వ్యక్తిగత సమస్యలను ప్రత్యేక దృష్టితో చూసి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, కమిషనర్ నాగేశ్వరావు వాళ్ల వార్డులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఏపీ విప్ సౌమ్య

విశాలాంధ్ర-వీరులపాడు : ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. బుధవారం వీరులపాడులో ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తాగునీటి సమస్యలు, రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెవెన్యూ సమస్యలతో పాటు ఏ ఇతర సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎంపిడిఓ అరుంధతి, తహసిల్దార్ షేక్ హుస్సేన్, కూటమి నేతలు అధికారులు పాల్గొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో పశువుల కొరకు ఏర్పాటుచేసిన నీటి కుంటల పనులకు అధికారులు, కూటమి నేతలతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.

## రామరాజుపాలెం సచివాలయం భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు మండలం రామరాజు పాలెం గ్రామ పంచాయితీ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రూ.43.60 లక్షలు గ్రామ సచివాలయ భవనాన్ని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరసా రాజులు, గూడూరు డీసీ చైర్మన్ పోతన లక్ష్మీ నరసింహ స్వామి అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 5న భట్లపెనుమర్రు హైస్కూలు వజ్రోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : భట్లపెనుమర్రు పోలవరపు శేషయ్య జెడ్పీ హైస్కూల్ వజ్రోత్సవ వేడుకలు పూర్వ విద్యార్థులు, ప్రవాస భారతీయ విద్యార్థులు, ఆధ్వర్యంలో శనివారం (ఏప్రిల్ 5వ తారీఖు) నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సభా కార్యక్రమాలు, సన్మానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు తోపాటు పాఠశాల ప్రాంగణంలో పింగళి వెంకయ్య, పోలవరపు శేషయ్య విగ్రహాలను ఆవిష్కరిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

## నరేగా ఏపీవోగా రామారావు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండల నరేగా పథకం ఏపీవోగా జె.రామారావు బుధవారం విధులు స్వీకరించారు. ఇక్కడ ఇప్పటి వరకు పనిచేసిన అనూరాధను ఉన్నతాధికారులు ఎ.కొండూరు మండలానికి బదిలీ చేయగా, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న రామారావుకు విస్సన్నపేట బాధ్యతలు అప్పగించారు.

## హైదరాబాదులో రోగికి పెన్షన్

విశాలాంధ్ర-కూచిపూడి: కాజకి చెందిన దివ్యాంగ పెన్షనరైన యార్లగడ్డ లక్ష్మయ్య హైదరాబాదులో వైద్యచికిత్సలు పొందుతున్నాడు. ఆ సచివాలయ వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్ టి.సురేష్ హైదరాబాద్ వెళ్లి బుధవారం పెన్షన్ అందజేశారు. 2 నెలలుగా ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. 2 నెలల పింఛను రూ.12 వేలు, ఆయన భార్య కనకదుర్గ వృద్ధాప్య పెన్షన్ రెండు నెలలకి రూ.8 వేలు కలిపి రూ.20 వేలు అందజేశారు.

## రూ.5 లక్షల ప్రమాద బీమా పంపిణీ

విశాలాంధ్ర-గన్నవరం : ప్రసాదంపాడుకి చెందిన ఫరూక్ ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానిక నాయకులు గూడవల్లి నరసింహారావు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకి తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రమాద బీమా పొందేందుకు కావాల్సిన పత్రాలను గురించి కుటుంబ సభ్యులకు వివరించి అవి త్వరితగతిన ఏర్పాటు చేశారు. బుధవారం ప్రమాద బీమా నుండి మంజూరైన రూ.5 లక్షల చెక్కును ఫరూక్ తల్లి ఫాతిమా, సోదరుడు నాగవల్లి చేతులకు యార్లగడ్డ అందజేశారు. మరణానంతరం కూడా కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసాను కల్పించడం పట్ల ఫరూక్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఫరూక్ కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## విద్యార్థులకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-నందిగామ : సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందిన విద్యార్థులకు విజయవాడ రాపిడోలో 9 మందికి అవకాశాలు దక్కాయని సుజనా ఫౌండేషన్ నందిగామ బ్రాంచ్ నిర్వాహకులు కొంగర దుర్గాప్రసాద్ బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ టెన్త్ ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నామని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు. 2025 డిగ్రీ పూర్తి చేసుకొని ఆన్లైన్ ద్వారా శిక్షణ పొందిన 9 మంది విద్యార్థులకు జాబ్ మేళా నందు అవకాశాలు అవకాశాలు దక్కటం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.

## సోము వీర్రాజు ప్రమాణ స్వీకారంలో తొర్లికొండ

విశాలాంధ్ర-నందిగామ : ఆంధ్రప్రదేశ్ బీజేపీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు సోము వీర్రాజు ఎమ్మెల్సీగా ఎన్నికైన నేపథ్యంలో బుధవారం ఆయన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడ బీజేపీ కార్యాలయంలో ఆయనను కలిసి సన్మానించారు. నందిగామ బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య పాల్గొని ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

## ధ్యానం మానసిక ప్రశాంతతకు దోహదం

విశాలాంధ్ర-ఉయ్యూరు : ధ్యానం చేయటంతో మానసిక, శారీరక రుగ్మతలు దూరమవుతాయని ఉయ్యూరు నగర పంచాయతీ కమిషనర్ పి.వెంకటేశ్వరరావు అన్నారు. హెచ్‌హెచ్ శ్రీ మాతాజీ నిర్మలాదేవి సహజయోగ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 4 నుంచి 10వ తేదీ వరకూ ఉమ్మడి కృష్ణాజిల్లాలో సహజయోగ చైతన్య ప్రచార రథం పర్యటించ నున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్ నుంచి ఈనెల 3న బయలుదేరి అదేరోజు హుజూర్‌నగర్, మఠంపల్లిలో పర్యటించనుంది. అనంతరం అక్కడి నుంచి కోదాడ మీదుగా జగ్గయ్యపేట వద్ద ఎన్టీఆర్ జిల్లాలో ప్రవేశి స్తుందని, అనంతరం అక్కడి నుంచి కంచికచర్ల మీదుగా గంటుపల్లి, నల్లకుంట ప్రాంతాల్లో పర్యటించి విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి రానుందని నిర్వాహకులు తెలిపారు ఈనెల 5,6 తేదీల్లో ఉయ్యూరు నగరంలో జరిగే రథ యాత్రను జయప్రదం చేయాలని కోరారు.

## అనధికారిక పార్కింగ్ నిషేధం

**- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ట్రావెలర్స్ బంగ్లా నుంచి నగరంపాలెం మూడు బొమ్మల సెంటర్ వరకు ప్రధాన రహదారి వెంబడి అనధికారికంగా పార్కింగ్ నిషేధమని, పార్కింగ్ చేసిన వాహనాలను 24 గంటల్లోగా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే ట్రాఫిక్ పోలీసులు, జీఎంసీ పట్టణ ప్రణాళిక సిబ్బంది సమన్వయంతో వాటిని జేసీబీలతో తొలగిస్తారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో స్పష్టంచేశారు. నగరంలో ప్రధాన రహదారులపై వాహనాలు రోజుల తరబడి పార్కింగ్ చేసి ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్నారన్నారు. తొలి విడతగా టీబీ బంగ్లా నుంచి నగరంపాలెం మూడు బొమ్మల వరకు ఇరువైపులా అనధికారికంగా పార్కింగ్ చేసిన వాహనాలను గురు వారానికి తమ స్వంత స్థలాల్లో పార్కింగ్ చేసుకోవాల న్నారు. అలా తొలగించని వాహనాలను ట్రాఫిక్ పోలీ సులు, జీఎంసీ పట్టణ ప్రణాళిక సిబ్బంది జేసీబీల ద్వారా తొలగిస్తారని, అందుకు పూర్తి భాధ్యత సంబంధిత వాహన యజమానులే వహించాల్సి ఉంటుందని అన్నారు.

## శ్రీలక్ష్మి నృసింహస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి కాసు కృష్ణారెడ్డి

**విశాలాంధ్ర-దాచేపల్లి :** మట్టపల్లిలోని శ్రీలక్ష్మి నృసింహ స్వామి ఆలయాన్ని బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి కాసు కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కుటుంబసభ్యులు దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిదంగా తంగెడలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. దాంతో వారిద్దరి ఇళ్ళకు కాసు మహేష్ రెడ్డి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు ఉన్నారు.

## కోళ్ల ఫారాలలో పశుసంవర్ధక అధికారి పరిశీలన

**విశాలాంధ్ర-బొల్లాపల్లి :** వినుకొండ నియోజకవర్గంలోని పలు కోళ్ల ఫారాలను జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కే కాంతారావు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు .ఆకస్మిక తనిఖీల్లో భాగంగా నరగాయపాలెం రైతు సేవా కేంద్రం పరిధిలోని వెంకుపాలెం, పెదకంచర్ల రైతు సేవా కేంద్రం పరిధిలోని కోటప్ప నగర్ బ్రాయిలర్ కోళ్ళ ఫారంను అలాగే ఈపూరు మండలం శ్రీనగర్,చిట్టాపురం గ్రామాలలో బ్రాయిలర్ కోళ్ళ ఫారంను డాక్టర్ కె.కాంతారావు పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రాయిలర్, లేయర్ కోళ్ళ ఫారంలోని కోళ్లు ఆరోగ్యంగానే ఉన్నట్లు నిర్ధారించారు. పౌల్ట్రీ ఫారం రైతులు కాళంగి శ్రీనివాసరావు, దావులూరి రంగారావు లను ఫారంలో తీసుకుంటున్న బయో సెక్యూరిటీ పద్ధతులను గురించి అడిగి తెలుసుకున్నారు. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో ఫారంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలిపారు. బ్రాయిలర్ కోళ్ళకు మేత పద్ధతులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. ఏ విధమైన ఆరోగ్య సమస్యలైనా వుంటే స్థానిక పశువైద్య అధికారిని సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వినుకొండ సహాయ సంచాలకులు డాక్టర్ బి సరోజా దేవి, పశుసంవర్ధక సిబ్బంది నాగరాజు,శివ శంకర్,శిరీషలు పాల్గొన్నారు.

# 9 నాటికి రిమార్కులు అందించండి

**- ఆర్టీఏ సమావేశంలో కలెక్టర్**

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** గుంటూరు నగరంలో ప్రైవేటు సిటీ బస్సుల రూట్ల అనుమతులకు సంబంధించి బుధ వారం కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జరిగిన ఆర్టీఏ సమా వేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ పాల్గొన్నారు. జాతీయ రహదారి వై జంక్షన్ నుంచి పెదపలకలూరు వరకు, ఆర్టీసీ బస్టాండ్ నుంచి లాం వరకు, ఆర్టీసీ బస్టాండ్ నుంచి అడవి తక్కెళ్ళపాడు వరకు, పాత గుంటూరు మణి హోటల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు, ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు రెడ్డిపాలెం మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు, గుజ్జనగుండ్ల నుంచి గుండవరం వరకు మొత్తం ఆరు రూట్లలో సిటీ బస్సులు తిప్పుకోవడానికి 54 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీటికి సంబంధించి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, అధికారులు దరఖాస్తుదారులతో సమీక్షించారు. సిటీ బస్సుల అనుమతులకు సంబంధించి ఆర్టీసీ అధికారులు ఏప్రిల్ 9వ తేదీ నాటికి రిమార్కులు అందించాలని, అనంతరం అనుమతుల మంజూరుకు ఆర్టీఏ కమిటీ చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా ఉప రవాణా కమిషనర్ సీతారామిరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం కృష్ణ కాంత్, ట్రాఫిక్ డీఎస్పీ రమేష్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# పైలట్ గ్రామాల్లో రీసర్వే పూర్తి చేయండి

**జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే**

**విశాలాంధ్ర-నరసరావుపేట:** జిల్లాలో 25 పైలట్ ప్రాజెక్టు గ్రామాల్లో నిర్వహిస్తున్న భూముల రీసర్వే వారం రోజుల్లోగా అధికారులు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ఆదేశించారు. వాస్తవ భూ హక్కుదారుల సమాచారాన్ని సర్వేలో నమోదైన వివరాలను సరి చేసి గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేయాలన్నారు. స్థానిక కలెక్టరేట్ లో రెవెన్యూ, సర్వే, పౌర సరఫరాల శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమా వేశం నిర్వహించారు. అనంతరం రెండవ దశ గ్రామాల ఎంపిక పూర్తి చేసి గ్రామ సరిహద్దులు నిర్ణయించే కార్యక్రమం ప్రారంభించా లన్నారు. నెలాఖరు నాటికి రేషన్ కార్డు దారుల ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. 1,64,000 వ్యక్తుల ఈ కేవైసీ పెండింగ్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి నారదముని, ఆర్డీవో మధు లత, సర్వే ఏడీ భానుకీర్తి, తహశీల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీలను పరిష్కరించాలి : చీఫ్ విప్ జీవి

**విశాలాంధ్ర-వినుకొండ :** ప్రతివారం బుధవారం నిర్వహించే ప్రజాదర్బార్‌కు వచ్చే అర్జీలను సకాలం పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, లేదంటే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యంగా ఉన్నా సహించేదిలేదన్నారు. వినుకొండలోని తన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు. ఈ సందర్భంగా 80 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వీటిలో వివిధ కార్పొరేషన్ల లోన్లు, విద్యుత్, తాగునీరు, గృహాలకు సంబంధించినవి ఎక్కువగా ఉన్నాయి. చీఫ్‌విప్ జీవీ మాట్లాడుతూ "ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే ప్రజాదర్బార్ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజాదర్బార్‌లో చీఫ్‌విప్ జీవితో పాటు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు కే.నాగశీను పాల్గొన్నారు.

## బర్డ్‌ఫ్లూతో నరసరావుపేటలో చిన్నారి మృతి

**- చికెన్ తినే వాళ్ళు తప్పని సరిగా 100 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉడికించి తినాలి**

**విశాలాంధ్ర-నరసరావుపేట:** పల్నాడు జిల్లా నరసరావుపేటలో బర్డ్‌ఫ్లూ (హెచ్5 ఎన్1) రెండేళ్ల చిన్నారి మరణించింది. ఏపీ లో ఇదే మొదటి కేసు. పచ్చి కోడి మాంసం తినే అలవాటుతో పాటు రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటం చిన్నారి మరణా నికి దారితీసిందని వైద్యులు గుర్తించారు. బర్డ్‌ఫ్లూ కారణంగానే చిన్నారి మరణించినట్లు భారత వైద్య పరి శోధన మండలి కూడా నిర్ధా రించి, రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది. మార్చి 16న బాలికచనిపోగా, వివిధ స్థాయిల్లో నమూనాలను పరీక్షించి అధికారికంగా ధ్రువీకరించారు. బర్డ్‌ఫ్లూ కారణంగా మనుషుల మరణం సంభవించడం రాష్ట్రంలో ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులను అప్రమత్తం చేసింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించింది.

**పరీక్షలు:** నరసరావుపేటకు చెందిన చిన్నారిని జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ముక్కుకారడం,మూర్ఛ, విరేచనాలు, ఆహారం తిన లేని పరిస్థితిలో మార్చి 4న మంగళగిరిలోని ఎయిమ్స్‌కు తీసుకొచ్చారు. అక్కడి వైద్యులు బాలికకు ఆక్సిజన్ సాయంతో చికిత్స అందించినా ఫలితం లేకపోయింది. మార్చి 16న మృతి చెందింది. చికిత్స అందించే సమయంలో మార్చి 7న పాప గొంతు, ముక్కు నుంచి తీసిన స్వాబ్ నమూ నాలను ఎయిమ్స్‌లోని వీఆర్ డీఎల్ లో పరీక్షించారు. ఇన్ఫ్లుయెంజా ఎ పాజిటివ్‌గా తేలింది. మరో నమూనాను 15న దిల్లీలో పరీక్షించారు. అక్కడ నివేదిక అనుమానాస్పదంగా రావడంతో అప్రమత్తమైన ఐసీఎంఆర్ 24న స్వాబ్ నమూనాలను పుణెలోని ఎన్ఐవీ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ)కి పంపించింది. హెచ్5ఎన్1 వైరస్‌గా నిర్ధారించారు.

## వైసీపీ మైనార్టీ విభాగం గురజాల నియోజకవర్గ అధ్యక్షుడుగా సుభానీ



**విశాలాంధ్ర-దాచేపల్లి :** వైసీపీ మైనార్టీ విభాగం గురజాల నియోజకవర్గ అధ్యక్షుడుగా దాచేపల్లికి చెందిన షేక్ మహబూబ్ సుభానీ (టమాటా) నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నియమించింది. దాచేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడుగా ఉన్న సుభానీకి పార్టీ పరంగా పదోన్నతి లభించింది. దాంతో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి కృతజ్ఞ తలు తెలిపారు. పార్టీ శ్రేణులు పలువురు ఆయనను అభినందించారు.

## పల్నాడు డీసీహెచ్ఎస్ రంగారావు బదిలీ

**విశాలాంధ్ర-నరసరావుపేట:** పల్నాడు జిల్లా ప్రభుత్వ వైద్య శాలల పర్యవేక్షణ (డీసీహెచ్ఎస్) ఇంఛార్జి అధికారిగా గత ఏడాదిన్నరగా పనిచేస్తున్న డాక్టర్ బీవీ రంగారావు గుంటూరు జిల్లా డీసీహెచ్ఎస్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జీఓనెం.188 జారీచేసిందని రంగారావు వెల్లడిం చారు. కాగా, గత మూడు నెలలుగా ఆయన ప్రభుత్వ వైద్య శాల సూపరింటెండెంట్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఆయన స్థానంలో డీసీహెచ్ఎస్‌ఈ మరెవరినీ నియమించలేదు.

## నేటి నుంచి పాలిసెట్ ప్రవేశానికి ఉచిత శిక్షణ

**విశాలాంధ్ర-తాడేపల్లి :** తాడేపల్లి మండలం వడ్డేశ్వరం కేఈఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం నుంచి పాలిసెట్ ప్రవేశానికి ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. 26వ తేదీ వరకు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయని, శిక్షణ ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు.

## నేడు బీఆర్ స్టేడియంలో దరఖాస్తుల పరిశీలన క్యాంప్

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో 2024-25 ఏడాదికి సంబంధించి ఆన్‌లైన్ బెనిఫిషియరీ మేనేజ్‌మెంట్‌అండ్ మోనిటరింగ్ సిస్టం(ఓబీఎంఎంఎస్)లో ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఈ నెల 3వ తేదీ బ్రహ్మానందరెడ్డి స్టేడి యంలో లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన క్యాంప్ ఏర్పాటు చేయ డం జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓబీఎంఎంఎస్ ద్వారా ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలైన బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఈబీసీ కార్పొరేషన్, ఏపీ వైశ్య కమ్యూనిటి కార్పొరేషన్, బ్రాహ్మణ కమ్యూనిటి కార్పొరేషన్, కమ్మ కమ్యూనిటి కార్పొరేషన్, క్షత్రియ కమ్యూనిటి కార్పొరేషన్, రెడ్డి కమ్యూనిటి కార్పొరేషన్లకు సంబంధించి వార్షిక ప్రణాళిక, బ్యాంక్ లింక్డ్ స్కీంల లబ్ధిదారులను ఎంపిక చేయ డానికి, వారి దరఖాస్తులను పరిశీలించడానికి గురు వారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తూర్పు నియో జకవర్గం లబ్ధిదారులకు ప్రత్యేక క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగి ందన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కాపీ, విద్యార్హతలు, కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, బ్యాంక్ పాస్ బుక్, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్‌ల జిరాక్స్ కాపీలు, ఒక పాస్‌పోర్ట్ ఫొటోతో నిర్దేశించిన క్యాంప్‌లకు హాజరుకావాలని కోరారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి కార్పొరేషన్ రుణాలు : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా ఇవ్వనున్న రాయితీ రుణాలకు అర్హత ఒకటే ప్రామాణికము అని, అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు అందుతాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయ ంలో ఎమ్మెల్యే ప్రజా గ్రీవెన్స్ డే నిర్వహించి, ప్రజలు, పార్టీ నేతలు, కార్యకర్తల నుండి పలు అర్జీలను స్వీకరించారు. కొరిటెపాడుకు చెందిన ఓ మహిళా చిట్టీల పేరుతో 2024 సంవత్సరంలో సుమారు రూ. 3 కోట్ల రూపాయలతో ఉడాయించి చిందని తమకు న్యాయం చేయాలని పలువురు మహిళలు ఎమ్మెల్యేని కోరారు. ఈ విషయం గురించి పోలీసు ఉన్నత అధికారులతో మాట్లాడి న్యాయం చేపిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని కొందరు విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెడకూరపాడు: ప్రజలు నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. బుధవారం ఆయన ప్రజల సమస్య పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను త్వరితగతిన పరి ష్కరించే విధంగా అధికారులు పని చేయాలని సూచించారు. నియోజక వర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అత్తిమల రమేష్, మల్లాది విష్ణు, నందిగామ ఆశీర్వాదం, ఎస్ కే భాష, గల్లా బాబురావు, చెన్నుపాటి బుల్లిబాబు, సర్పంచి గుడిపూడి రాజు. భాష్యం ఆంజనేయులు, మక్కెనసాగర్, నెల్లూరు మల్లికార్జునరావు, వడ్లమూడి అప్పారావు, బెల్లంకొండ రాంగోపాల్రావు, గుడిపూడి చిన్నరాజు, మద్దిరాల గంగాధరు, కొండవీటి శ్రీనివాసరావు, షేక్ ముంతాజ్, గంగినేని లీలావతి, పరుచూరి నాని, అన్ని శాఖల అధికారులు, తహశీల్దార్ ధనలక్ష్మి, ఇన్చార్జ్ ఎంపీడీవో సోమయాజులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సంస్కరణల పేరుతో మైనార్టీల ఆస్తులను కొల్లగొట్టే కుట్ర

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా వినుకొండ నియోజక

విశాలాంధ్ర-బొల్లాపల్లి: భారత రాజ్యాంగాన్ని, దేశ లౌకిక వ్యవస్థను రక్షిం చాలని పిలుపునిస్తూ, కేంద్రంలో మోడీసాగిస్తున్న నిరంకుశ, మతోన్మాద పరాకాష్టకు చేరిన రాక్షస పాలన కు వ్యతిరేకంగా వర్గంలోని బొల్లాపల్లి మండలంలో బుధవారం ప్రచార కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. సీపీఐ బోల్లపల్లి మండల కార్యదర్శి పిన్నిబోయిన వెంకటేశ్వర్లు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమం మండల కేంద్రమైన బొల్లాపల్లి, వెల్లటూరు, ఆయన పాలెం, మేకలు దిన్నె, బండ్లమోటు తదితర గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రచార కార్యక్రమం నిర్వహిఁచారు. సీపీఐ వినుకొండ నియోజకవర్గం కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన సుదీర్ఘ పాలనలో దేశానికి నష్టం చేకూర్చడం తప్ప ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదన్నారు. అలాగే వక్ఫ్ బోర్డులో సంస్కరణల పేరుతో మైనార్టీలకు చెందిన ఆస్తులను కొల్లగొట్టేందుకు మోడీ ప్రయత్నాన్ని లౌకికవాదులు వ్యతిరేకించాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం వ్యతిరేకంగా ప్రజలు సంఘటితమై పోరాడాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు రాయబారం వందనం, కొప్పరపు మల్లికార్జున రావు, చింతపల్లిరవి, షేక్సైదా, ఎం నరసింహారావు, ఎం.రామ కోటి, రమేష్ పాల్గొన్నారు.

## పల్లాలమ్మ చెరువును సందర్శించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని పల్లాలమ్మ చెరువును బుధవారం సీపీఐ నాయకులు సందర్శిం చారు. ఈ సందర్భంగా సీపీఐ పొన్నూరు నియోజక వర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లా డుతూ పెదకాకాని పల్లాలమ్మ చెరువులో పెద్ద పెద్ద మోటర్లు ద్వారా నీటిని బయటికి పంపించటం జరుగుతుందన్నారు. చెరువులోని నీటి బయటకు పంపుతున్న చేపల పాటదారుని అడుగగా చెరువు లోని నీటిని బయటకు పంపించి చేపలు పట్టుకో వడంతో పాటు చెరువులో పూడికతీయటం జరుగు తుందని చెప్పడం జరిగిందన్నారు. ఈ చెరువులోని నీరు బయటకు పంపించడానికి ప్రభుత్వ అధికారులు అనుమతిని ఇచ్చారో లేదో తెలియదు కానీ పెదకాకాని పల్లాలమ్మ చెరువుకు గత రెండు మూడు సంవత్సరాల క్రితం వేసవి కాలంలో గ్రామ ంలో గల బావుల్లోను, బోర్లలోను భూగర్భ జలాలు ఇంకుట(అడుగంటటం) వలన ప్రజల నీటి అవసరాలను గుర్తించిన ప్రభుత్వ అధికారులు పంచాయతీ నిధులు లక్షలు వెచ్చించి చెరువులో నీరు నింపటం జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు వేసవి కాలం సగంలోనే ఉండగా చెరువు నిండుగా ఉన్న నీటిని బయటికి పంపించటం జరుగుతుందన్నారు. వేసవికాలంలో లేదా వేసవి వెళ్ళిన తరువాత అనావృష్టి సంభవించినట్లయితే భూమిలో నీటి నిల్వలు లేకపోవడం వల్ల గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ వేసవికాలం నీటిని బయటకు పంపించ కుండా కట్టడి చేసి గ్రామ ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చేయవలసిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఒకవేళ నీరు తప్పనిసరిగా బయటకు పెట్టవలసి వచ్చినప్పుడు చెరువులోని నీటిని ఒక ప్రక్క కట్ట కట్టి ఆ కట్టిన భాగంలోనికి నీరును నింపి సగభాగంలో మరమ్మత్తులు జరిగిన తర్వాత తిరిగి చెరువు మొత్తం నీరు విడుదల చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.

## నేటి నుంచి ఓలా, ఉబర్ క్యాబ్ సేవలు నిలిపివేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 3వ తేదీ నుంచి గుంటూరు, విజయవాడ ఓలా, ఉబర్ క్యాబ్ ఆన్లైన్ సేవలు నిలిపివేస్తున్నట్లు గుంటూరు ఓలా అండ్ ఉబర్ రాపిడో డ్రైవర్లు కెజీ స్వామి, ఎల్.సంపత్కుమార్లు తెలిపారు. ఓలా, ఉబర్ కంపెనీల దోపిడీలను నిరసిస్తూ గుంటూరు ఓలా, ఉబర్ డ్రైవర్స్ స్థానిక బ్రాడీపేటలోని మహిళా గార్డెన్స్ నందు తమ నిరసన బుధవారం సాయంత్రం తెలియజేశారు. కెజీ స్వామి, సంపత్ కుమార్లు మాట్లాడుతూ తమకు జరుగుతున్న అన్యాయాల నేపధ్యంలో గుంటూరు పట్టణంలో ఉన్న ఓలా, ఉబర్ నడిపే ప్రతి ఒక్క డ్రైవర్ కూడా గురువారం నుంచి జరిగే బంద్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. డ్రైవర్ల కష్టాన్ని ఓలా, ఉబర్ కార్పొరేట్ కంపెనీ వారు దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. గత 10 సంవత్సరాలుగా గుంటూరు, విజయవాడ నగరం నందు ఆన్లైన్ క్యాబ్స్ నడుపుకుంటూ జీవనం సాగించే డ్రైవర్ల కష్టంతో వచ్చే రాబడితో కమిషన్ల రూపంలో 30శాతం పైగా వారు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మా శ్రమను దోచుకుంటున్న ఓలా, ఉబర్ కార్పొరేట్ కంపెనీ వారి వల్ల ఈఎంఐలు, పిల్లల ఫీజులు, ఇంటి అద్దెలు, వైద్య ఖర్చులు, కుటుంబాలను పోషించుకొనలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పాత పద్దతిలోనే ట్రిప్స్ ఇవ్వాలని, అలాగే ఓలా పాస్ తీసివేయాలని, ఓలాలో బేస్ రేటు కిలోమీటర్లు రేట్లతో పాటు టోల్ ఛార్జీలను పెంచాలని వారు డిమాండ్ చేశారు. టి.సుబ్రహ్మణ్యం, షేక్. రసూల్, పి.రాజేష్, మణిరాజు పాల్గొన్నారు.


**జిల్లా నీటి యాజమాన్య సంస్థ - గుంటూరు జిల్లా**

ఆర్.సి. నెం.06/FM/Tenders/2023-24 తేది : 03-04-2025

**స్వల్పకాలిక టెండర్ ప్రకటన**

గుంటూరు జిల్లా నీటి యాజమాన్య సంస్థ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము నకు సంబంధించి ఈ క్రింద తెలిపిన M.Books, Muster Formats, SSS Group registration formats, Work demand formats (Blue forms) మరియు Receipt books ముద్రించి సరఫరా చేయుటకు గాను ఆసక్తి గల వారి నుండి స్వల్ప కాలిక సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

| S.No. | Name of the item with Specifications | Total Requirement (Nos) |
|---|---|---|
| 1) | M. Books :The size of M.Book shall be 1/8 demy. Inner pages with 80GSM maplito paper and bounded with 2 pound hard board in both sides. Titles with 130 GSM art Paper in both sides. | 15280 |
| 2) | Muster formats: Printing of Muster Roll Formats should be of A4 cut Size on Paper Weighing 80GSM, ITC or Ballarpur or AP Paper mills or Sirpur paper mill or any A grade paper mill either on white paper with green tint or light green colored paper, without base printing and with the following security feature. | 216000 |
| 3) | SSS Group Registration formats: A4 Size-80GSM Maplitho Paper-Light Blue color paper with B/W printing. | 6280 |
| 4) | Work Demand Formats (Blue Forms): A4 Size-80GSM Maplitho Paper-Light Blue color paper with B/W Printing. | 180200 |
| 5) | Receipt Books:1/8 dummy size - White (70GSM) & Pink color (40GSM) paper-Binding with 50 (50+50) receipts with perforation to White copy. | 300 |

టెండరు దారులు రూ.2000/- "Project Director, DWMA, Guntur" పేరిట ఏదైనా నేషనలైజ్డ్ బ్యాంకు నుండి డి.డి. ద్వారా సొమ్ము చెల్లించి తేది.03.04.2025 నుండి 10.04.2025(2.00PM) లోగా కార్యాలయ పని వేళలలో టెండర్ షెడ్యూల్ ఫారము మరియు ఇతర వివరములు మా కార్యాలయములో పొందవచ్చును. టెండర్ షెడ్యూల్ నందలి నియమ నిబంధనల ప్రకారము టెండర్ షెడ్యూల్ ఫారము పూర్తి చేసి తేది.10.04.2025(5.00PM)లోగా గుంటూరు DWMA కార్యాలయము నందు దాఖలు చేయవలెను. సదరు టెండర్లు శ్రీయుత జాయింట్ కలెక్టర్/చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటి, గుంటూరు వారు మరియు హాజరైన టెండరు దారుల సమక్షంలో తేది.11.04.2025 శుక్రవారం 4.00PMగం.లకు శ్రీయుత జాయింట్ కలెక్టర్ గారి చాంబరు, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, గుంటూరు నందు తెరవబడును.

సం-/ వి.శంకర్, పథక సంచాలకులు జిల్లా నీటియాజమాన్య సంస్థ గుంటూరుజిల్లా.

సం-/ ఎ. భార్గవ్ తేజ, జాయింట్ కలెక్టర్ & చైర్మన్ జిల్లా కొనుగోలు కమిటి, గుంటూరుజిల్లా.



**దస్తావేజు పోయినది**

గుంటూరుసిటీ, రాజేంద్రనగర్ 1వ లైను,డోరు నెం. 3-28-18-114/ఎ కాపురస్తులు కామిశెట్టి రాఘవయ్య గారి కుమారుడు కామిశెట్టి సాంబశివ రావు(సెల్:78935 51222) అను నేను తెలియ జేయునది, నా పేరిటకు ది.16-06-1988న గుంటూరు ఎస్ఆర్ఓ వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.1320/1988 ఒరిజినల్ను నేను ది.30-03-2025న నా ఇంటి వద్ద నుండి ఇన్నర్ రింగురోడ్డులో ఏబిల్స్ దాబా వద్దకు వచ్చి జిరాక్సు తీయించుకుని తిరిగి ఇంటికి వెళ్ళుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికినయెడల పై చిరునామాలో తెలియ జేయగలరు.



**లింకు దస్తావేజు పోయినది**

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం మరియు గ్రామం, డోరు.నెం.12-11రు నివాసి షేక్ మొహి ద్దీన్ సాహెబ్ గారి కుమారుడు సయ్యద్ నాగుల్ మీరా(సెల్:80085 92648)అను నేను తెలియ జేయునది, నా పేరిటకు రిజిస్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.10/2005 (ప్రత్తిపాడు ఎస్.ఆర్.ఓ.) నకు లింకు దస్తావేజు అయిన ది.05-06-1996న ప్రత్తిపాడు ఎస్ఆర్ఓలో రిజిస్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.719/1996 ఒరిజినల్ను నేను ది.28-03-2025న నా ఇంటి వద్ద నుండి ప్రత్తి పాడు ఎస్ఆర్ఓనకు ఈ.సి. నిమిత్తం వెళ్ళుచుండగా ఎక్కడో జారిపడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.


## పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- ఆర్బీఎస్కే స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్

విశాలాంధ్ర - తెనాలి : అప్పుడే పుట్టిన బిడ్డనుండి వయస్సు పెరిగే వరకు వారి సంరక్షణ బాధ్యతలపై వైద్యులు, తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య (ఆర్బీఎస్) స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల్లో వైద్యులకు, పిల్లల తల్లిదండ్రులకు పిల్లల పెంపక సంరక్షణ కోసం కుటుంబం, సంఘానికి సాధికారత చేకూరుట అంశంపై అవగాహన సదస్సు నిర్వహించి పలు విషయాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్బీఎస్కె డిస్టిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ రోహిణి, పబ్లిక్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ రాజన్ శుక్ల, యూఎన్ ఐసీఈ ఎఫ్ డాక్టర్ శ్రీధర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సౌభాగ్యవాణి, ఆర్ఎంవో మల్లిఖార్జునరావు, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజేశ్వరి, పలువురు పిల్లల వైద్యులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐఎన్టీఎస్లో శ్రీచైతన్య విజయకేతనం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ (ఐఎన్టీఎస్) పరీక్ష నందు స్థానిక బుర్రి పాలెం రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకుని విజయకేతనం ఎగురవేసిం దని ఆ పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీపతి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పాఠశాల ప్రాంగణం నందు అభినందన సభ నిర్వహించారు. ఇండియన్ నేషనల్ టాలె ంట్ సెర్చ్ పరీక్షలో ప్రతిభ కనపరచిన అడుసుమల్లి లోహిత, కోసూరి సాయి సాధిఖ, గోపిశెట్టి వర్షిణి, అన్నే నాగ శబరీష్, గోపాలం వేదాదిత్య, పసుపులేటి హర్ష అభిరామ్, అద్దంకి నాగ విస్మయ్లను శ్రీచైతన్య పాఠ శాల ఏజీఎం నూతలపాటి అంజయ్య, ఆర్ఐ జి.అప్పా జీలు టాబ్, బంగారు పతకాలు, సర్టిఫికెట్లతో అభినం దించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 265 బంగారు పతకాలు, 233 ప్రతిభా పత్రాలను పొందారని ఆర్ఐ అప్పాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కో-ఆర్డినేటర్ గోపీచంద్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రజావేదికకు విశేష స్పందన

విశాలాంధ్ర-నరసరావుపేట: నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్‌ చదలవాడ అరవింద బాబు నిర్వహించిన ప్రజా వేదిక విశేష స్పందన లభించింది. రూరల్‌ ఏరియా ప్రాంతాల నుంచి 54, అర్బన్‌ ప్రాంతం నుంచి 145, వితంతు పింఛన్ల కోసం ఆరుగురు, వృద్ధాప్య పింఛన్ల కోసం 14 మంది, జొన్నలగడ్డ రైతులు హైవే అథారిటీ అలైన్మెంట్‌ మార్చటం కోసం నలుగురు, భూవివాదాలకు సంబంధించి మూడు మొత్తం 226 అర్జీలు అందాయి. ఎమ్మెల్యే డాక్టర్‌ చదలవాడ ఫోన్‌ ద్వారా సంబంధిత అధికారులకు అర్జీలు వారి సమస్యలను పూర్తి చేయాలని సూచించారు. వార్డులోనే సచివాలయాలకు వచ్చినటువంటి అర్జీలని సచివాలయ ఇబ్బందికి ఫార్వర్డ్‌ చేసి తరగతినా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులు అందరికీ పెన్షన్‌, ఇంటి స్థలం కేటాయించాలని అధికారులతో మాట్లాడారు.

# విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలి : ఎమ్మెల్యే గళ్లా మాధవి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అమరావతి ఎడ్యుకేషన్‌ హబ్‌ నేషనల్‌ ఒలింపియాడ్‌ పోటీ పరీక్షల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, పోటీతత్వం పెరుగుతుందని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. అమరావతి ఎడ్యుకేషన్‌ హబ్‌ 6 రాష్ట్రాలలో గణితం, విజ్ఞానం, ఇంగ్లీష్‌, జనరల్‌ నాలెడ్జ్‌, డ్రాయింగ్‌, హ్యాండ్‌ రైటింగ్‌ విభాగాలల్లో నిర్వహించిన పోటీలలో 20 వేల మంది విద్యార్థులు పాల్గొనడం, అందులో 150 మంది విద్యార్థులను గౌరవించడం, 40 మంది ఉపాధ్యాయులకు గురుదేవోభవ అవార్డులను అందించడం అభినందనీయమన్నారు. బుధవారం గుంటూరులోని పెన్షనర్స్‌ భవన్‌ హాలులో జరిగిన బహుమతుల ప్రధానం కార్యక్రమానికి గళ్లా మాధవి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులకు వ్యాసరచన, డిబేటింగ్‌ క్విజ్‌ పోటీలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ప్రశ్నించే లక్షణం పెరగాలన్నారు. అమరావతి ఒలంపియాడ్‌ ఎడ్యుకేషనల్‌ సొసైటీ వ్యవస్థాపకులు డి.లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యను ఎవరూ దొంగలించలేని ఆస్తి అని, నిరంతర అధ్యయనం ద్వారా విద్యార్థి వారిస్వప్నాలను సాకారం చేసుకోవాలన్నారు. ప్రముఖ గైనకాలజిస్ట్‌ డాక్టర్‌ ఎన్‌.వి పద్మిని, పాల్గొన్నారు.

# రంగస్థల కళాకారుడు దీపాల సుబ్రహ్మణ్యం సంస్మరణ సభ



విశాలాంధ్ర-తెనాలి: పట్టణ రంగస్థల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం బి.సి.కాలనీలోని కళాకారుల భవనంలో కీ.శే.దీపాల సుబ్రహ్మణ్యం సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు సంఘ అధ్యక్షురాలు బుజ్జా జయలక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సాయిమాధవ్‌ బుజ్జా పాల్గొని మాట్లాడుతూ దీపాల సుబ్రహ్మణ్యం పౌరాణిక రంగానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన ఎంతో మంది కళాకారులను పోషించారని కొనియాడారు. కార్యక్రమంలో గరికపాటి సుబ్బారావు, ఎ.ఆదినారాయణ, రామలింగేశ్వరరావు, మధుకర్‌, చెరుకుమల్లి సింగారావు తదితరులు సుబ్రహ్మణ్యం గురించి వివరించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# పలు టెండర్లకు స్టాండింగ్‌ కమిటీ ఆమోదం

- జీఎంసీకి ఆదాయం సమకూరేలా చర్యలు
- నగర ఇన్‌చార్జ్‌ మేయర్‌ షేక్‌ సజిలా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్‌ : గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన మార్కెట్లు, మరుగుదొడ్లు, సైకిల్‌ స్టాండ్‌లకు టెండర్‌ నిర్వహించి జీఎంసీకి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకుంటున్నామని నగర ఇన్‌చార్జ్‌ మేయర్‌ షేక్‌ సజిలా తెలిపారు. గత నెల 27న జరిగిన టెండర్‌ కం బహిరంగ వేలంలో హెచ్చు టెండర్‌ దాఖలు చేసిన వారి టెండర్లను స్టాండింగ్‌ కమిటీ ఆమోదించిందని ఆమె చెప్పారు. నగరపాలక సంస్థ కౌన్సిల్‌ సమావేశ మందిరంలో నగర కమిషనర్‌ పులి శ్రీనివాసులుతో కలిసి ఇన్‌చార్జ్‌ మేయర్‌ షేక్‌ సజిలా నగరపాలక సంస్థ స్టాండింగ్‌ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఇన్‌చార్జ్‌ మేయర్‌ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు చెందిన 13 ప్రాంతాల్లోని మరుగుదొడ్లు, సైకిల్‌ స్టాండ్‌లు, మార్కెట్లకు మార్చి 27న సీల్డ్‌ టెండర్‌, బహిరంగ వేలం చేపట్టగా టెండర్‌దారులు పాల్గొని టెండర్‌ దాఖలు చేశారని, టెండర్‌లో పాల్గొని, అధిక బిడ్‌ దాఖలు చేసిన వాటిని స్టాండింగ్‌ కమిటీ విపులంగా చర్చించి ఆమోదించిందని తెలిపారు. ఆమోదించిన వాటిలో డాక్టర్‌ కొల్లి శారదా హోల్‌సేల్‌ కూరగాయల మార్కెట్‌లో రుసుం వసూళ్లు చేసుకునే హక్కు, పీవీకే నాయుడు మార్కెట్‌ లోపల కూరగాయలు, వెలుపల ఆకుకూరల వర్తకుల నుంచి రుసుం వసూళ్లు చేసుకునే హక్కు, విజ్ఞాన మందిరం రోడ్డులోని మరుగుదొడ్లు, పింక్‌ టాయిలెట్స్‌, సండ్రీస్‌ మార్కెట్‌లో దిగుమతి చేయు పండ్లకు రుసుం వసూళ్లు చేసుకునే హక్కు పొందిన టెండర్‌దారుల టెండర్లను ఆమోదించామని పేర్కొన్నారు. సమావేశంలో స్టాండింగ్‌ కమిటీ సభ్యులు కొమ్మినేని కోటేశ్వరరావు, ఈరంటి వరప్రసాద్‌, షేక్‌ మీరావలి, దాసరి లక్ష్మీదుర్గ, ముప్పవరపు భారతి, నూకవరపు బాలాజీ, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్‌ డి.శ్రీనివాసరావు, కౌన్సిల్‌ సెక్రెటరి పి.శ్రీనివాస్‌, మేనేజర్‌ బాలాజీ బాష పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి క్యాబినెట్‌ సబ్‌ కమిటీ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ ఉద్యోగులకు గత రెండు సంవత్సరాలుగా పీఆర్సీ, డీఏలు, ఐఆర్‌లు లేవని ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ) గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్‌ చాంద్‌బాషా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం గుంటూరు మెడికల్‌ కాలేజీ ప్రాంగణం నందు ఉన్న ఏపీ జీఈఏ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు చాంద్‌ బాష పత్రికా ప్రకటన విడుదల చేశారు. మూడు సంవత్సరాల నుంచి సరెండర్‌ లీవులు కూడా లేవని, చివరకు సీపీఎస్‌ రద్దు కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 8 నెలలు పూర్తి కావొస్తున్నా కూడా ఉద్యోగులకు సంబంధించి ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదన్నారు. ఉద్యోగులు కోరుకునే కోరికలు చాలా చిన్నవని, గొంతెమ్మ కోర్కెలు కావన్నారు. ఏడేళ్లకొకసారి ఒక పీఆర్సీ.. ఆరు నెలలకొకసారి ఒక డీఏ తప్ప ఏమీ కోరుకోవడం లేదని, కనీసం ఉద్యోగులు దాచుకున్న డబ్బులు కూడా సమయానికి చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం క్రమ పద్ధతిలో డీఏలు ప్రకటిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నేటి వరకు ఒక్క డీఏ కూడా విడుదల చేయలేదని ధ్వజమెత్తారు. మూడు సంవత్సరాలుగా సరెండర్‌ లీవులు లేవని, అలాగే పీఆర్సీ గడువు ముగిసి 2 సంవత్సరాలు కావొస్తున్నా కనీసం ఐఆర్‌ కూడా ప్రకటన చేయలేదన్నారు. ఇక నుంచి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి క్యాబినెట్‌ సబ్‌ కమిటీ ఏర్పాటు చేసి సమస్యలన్నీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యోగులు ధర్మం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటారని హెచ్చరించారు. జిల్లా కోశాధికారి పోతురాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రహమాన్‌, సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోటా సాహెబ్‌, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నగరశాఖ ఆర్గనైజింగ్‌ కార్యదర్శి పెద రత్తయ్య, జాను, మహిళా విభాగం నాయకులు, నగరశాఖ కోశాధికారి శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

# ఎంటీఎంసీలో కొనసాగుతున్న స్వచ్ఛ-మంగళగిరి కార్యక్రమం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణంలోని ఎన్‌సీసీ రోడ్డు కూటమి నాయకులు, నగరపాలక సిబ్బంది స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని వార్డులలో చెత్త తొలగించడంతో పాటు డ్రైనేజీలలో పూడికతీశారు. రోడ్ల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. స్వచ్ఛ మంగళగిరి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు, నాయకులు చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వలన కలిగే లాభాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్‌ చైర్మన్‌ నందం అబద్దయ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ తోటి వారికి స్ఫూర్తిగా ఉండాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సేకరణ వాహనాలలో మాత్రమే వేయాలని కోరారు. మంత్రి నారా లోకేష్‌ ప్రత్యేక చొరవతో ఎంటీఎంసీని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. మంత్రి నారా లోకేష్‌ కృషితో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌ ఎస్‌.అలీం బాషా, అదనపు కమిషనర్‌ కె.శకుంతల, డిప్యూటీ కమిషనర్‌ శ్రీకాంత్‌, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ ముప్పంగి శివశేషగిరిరావు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్‌ రియాజ్‌, జనసేన నాయకులు గంజి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-మాచర్ల : వెలువడిన ఐఎన్‌టీఎస్‌ఓ ఒలంపియాడ్‌ పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు సత్తా చాటినట్టు ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌ ఏ హరిణి తెలిపారు. బుధవారం ప్రిన్సిపాల్‌ హరిణి విలేకరులతో మాట్లాడుతూ ఫస్ట్‌ ప్రైస్‌ 2, సెకండ్‌ ప్రైజ్‌ 2, థర్డ్‌ ప్రైజ్‌ 2 ఫోర్త్‌ ప్రైజ్‌ 2, ఫిఫ్త్‌ ప్రైజ్‌ 3 సాధించినట్లు తెలిపారు. ఈ ఫలితాలలో 201 మంది విద్యార్థులు మెరిట్‌ సాధించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆమె ఘనంగా అభినందించారు.

# విజయలక్ష్మికి ఎన్టీఆర్‌ పురస్కారం

విశాలాంధ్ర- తెనాలి : డీఎల్‌ కాంతారావు పోస్టల్‌ ఉద్యోగుల కళాపరిషత్‌ ఆధ్వర్యంలో 14వ జాతీయస్థాయి నాటకోత్సవాలు మంగ, బుధ వారాలలో తెనాలి కొత్తపేటలోని తెనాలి రామ కృష్ణ కవి కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. ప్రముఖ సినీ రచయిత డాక్టర్‌ సాయి మాధవ్‌ బుజ్జా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రముఖ రంగస్థల సినీనటుడు నాయుడు గోపి అధ్యక్షత వహించారు. సాంస్కృతికోత్సవాల సందర్భంగా విశాఖపట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థల నటి, రచయిత్రి, దర్శకురాలు కె.విజయలక్ష్మికి ఎన్టీఆర్‌ జీవన సాఫల్య పురస్కారాన్ని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ ప్రదానం చేశారు. సభలో విశ్రాంత పోస్టల్‌ సూపరింటెండెంట్‌ కె.రమేష్‌, కళాపరిషత్‌ ప్రధాన కార్యదర్శి వివిస్సార్‌ బ్రహ్మచార్యులు, కోశాధికారి ఎ.పోతురాజులు పర్యవేక్షించారు. మంగళ వారం సిరిమువ్వ కల్చరల్స్‌, హైదరాబాద్‌ వారి జేబు చెప్పిన ఊసులు సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు. ముగింపు సందర్భంగా డీఎల్‌ కాంతారావు పోస్టల్‌ ఉద్యోగుల కళాపరిషత్‌ వారి "ది లెసన్‌" నాటికను పి.ఆర్‌. బ్రహ్మచార్యులు దర్శకత్వంలో ప్రదర్శించారు.

# క్రమశిక్షణతో కలల సాకారానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో తాము కన్న కలల సాకారానికి కృషిచేసినప్పుడే ఉన్నత విజయాలు సాధ్యమవుతాయని గవర్నమెంట్‌ హాస్పటల్‌ ఫర్‌ చెస్ట్‌ అండ్‌ కమ్యూనికబుల్‌ డిసీజెస్‌ సూపరింటెండెంట్‌, ప్రొఫెసర్‌ అండ్‌ హెచ్‌ఓడి, డిపార్ట్మెంట్‌ ఆఫ్‌ పల్మనరి మెడిసిన్‌, గుంటూరు మెడికల్‌ కాలేజ్‌, డాక్టర్‌ ఎస్‌.రఘు అన్నారు. బుధవారం స్థానిక మెయిన్‌ క్యాంపస్‌ లో భాష్యం మెడిఎయిమ్స్‌ ఆధ్వర్యంలో జరిగిన కల్చరల్‌ ఫెస్ట్‌ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్‌ రఘు మాట్లాడుతూ ఒత్తిడికి దూరంగా సరైన ప్రణాళికతో దినచర్యను రూపొందించుకుంటే గొప్ప విజయాలు సాధించవచ్చన్నారు. దీనికి విద్యార్థుల కృషితో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం తప్పని సరి అన్నారు. భాష్యం విద్యాసంస్థల వైస్‌ ఛైర్మన్‌ భాష్యం హనుమంతరావు మాట్లాడుతూ సరైన నిద్ర, ఆహారం, వ్యాయామంతో పాటు దినచర్యను ప్రణాళికాబద్ధంగా రూపొందించుకుని అనుకున్న లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. భాష్యం మెడిఎయిమ్స్‌ ప్రిన్సిపాల్‌ సుధ, మెడికల్‌ ఫౌండేషన్‌ ప్రోగ్రామర్‌ డాక్టర్‌ చాంద్‌ బాషా, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కాకాని శివయ్య సేవలో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని మల్లేశ్వరస్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ పీవీ జ్యోతిర్మయి దంపతులు బుధవారం సాయంత్రం దర్శించుకున్నారు. జస్టిస్‌ పీవీ జ్యోతిర్మయి దంపతులకు ఆలయ ఉపకమిషనరు, కార్యనిర్వాహణాధికారి గోగినేని లీలా కుమార్‌ సాదర స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వార్లకు అష్టోత్తరం ప్రత్యేక పూజలు అనంతరము నిత్య కళ్యాణ మండపంలో ఆలయ అర్చకస్వాములు, వేదపండితులు వేద ఆశీర్వచనాలు చేయగా శ్రీ స్వామి వారి శేషవస్త్రముతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటం అందజేశారు.

## ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**విశాలాంధ్ర-మంగళగిరి :** ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమైక్య(ఏఐఎస్ఎఫ్) నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఈ కమిటీ మహిళా అధ్యక్షురాలిగా పూర్ణ, అధ్యక్షులుగా బలసాని దిలీప్, ఉపాధ్యక్షులుగా అఖిల్, ప్రధాన కార్యదర్శిగా రాజేష్, కార్యదర్శిగా పాలం నాసరయ్య, ట్రెజరర్‌గా కిరణ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గణేష్, డేవిడ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

**విశాలాంధ్ర-మంగళగిరి :** 98 డీఎస్సీ అభ్యర్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఓబీసీ జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ కోరారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో అంగిరేకుల వరప్రసాద్ మిగిలిన డీఎస్సీ క్వాలిఫైడ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ క్వాలిఫై అయినవారిలో మిగిలిన వారికి కూడా వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం మిగిలి ఉన్న వారిలో చాలామందికి నెలలో వ్యవధి మాత్రమే వయసు పరిమితి ఉందని, మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వెంటనే న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేసి గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని ఈ ప్రభుత్వం చేయవద్దని అభ్యర్థులు కోరారు. క్వాలిఫైడ్ అభ్యర్థుల్లో చాలామంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అగ్రకుల పేదలు ఉన్నారని, వారికి వెంటనే న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్య, చంద్రయ్య, రత్నబాబు, రామారావు, గోవిందరావు, మేరీ సుహాసిని, మీరావాలి, జయరామయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు : ఎమ్మెల్యే భాష్యం

**విశాలాంధ్ర-పెదకూరపాడు:** గ్రామీణ ప్రాంతాలలో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు నియోజకవర్గ కేంద్రమైన పెద్దకూరపాడులో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో కాలచక్రం రోడ్డు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దృక్పథంతో కలిగి ఉండి వేసవి కాలంలో ప్రజలకు దాహార్తి తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావటం అభినందనలు కార్యక్రమంలో మండల టిడిపి కార్యదర్శి అతిమల రమేష్ సర్పంచి గుడిపూడి వడ్లమూడి అప్పారావు గల్లా బాబురావు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు మక్కెనసాగర్ ఎస్సై గిరిబాబు జనసేన సమితి నిర్వాహకులు దాసరి విజయ్ బిన్ని బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కార్పోరేషన్ రుణ అర్హత మేళా

**విశాలాంధ్ర-కారంపూడి:** స్దానిక మండల పరిషత్ కార్యాలయం నందు 2024- 25 సంవత్సరపు బిసి, ఈబిసి, కాపు, జనరిక్ ఫార్మసీ రుణ అర్హత మేళాను నేడు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో జి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం నందు ఆయన మాట్లాడుతు కార్పోరేషన్ రుణాలకై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులందరు ఈ రుణ అరక్హత మేళాకు హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ మేళానందు అన్ని బ్యాంకు శాఖ అధికారులు, సెలక్షన్ కమిటీ ద్వారా రుణ లబ్దిదారులను ఎంపిక చేశారని తెలిపారు.

# హామీలను నెరవేర్చాలి

– సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలోని పేదలకు ఇచ్చిన హామీని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెరవేర్చాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. పట్టణాల్లో అర్హులైన పేదలకు రెండు సెంట్లు స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరుతూ స్థానిక 43వ డివిజన్ ముత్యాల రెడ్డి నగర్ ప్రాంతంలో సీపీఐ ఆధ్వర్యంలో దరఖాస్తులు పూర్తి చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కోట మాల్యాద్రి మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 32 లక్షల మందికి పట్టణాలలో సెంటు, ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇస్తామని చెప్పిందని, అయితే సీపీఐగా పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెలలో మూడు సెంట్లు ఇచ్చి సౌకర్యవంతమైన ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆనాడు వివిధ రకాల ఆందోళనలు నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు. కానీ గత ప్రభుత్వం దానిని పెడచెవిన పెట్టిందన్నారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పట్టణాలలో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిందని, పెరిగిన ఇసుక, ఇటుక, కంకర ధరల కారణంగా పట్టణాల్లో రెండు సెంట్లతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ డిమా ండ్ చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, అర్హులైన పట్టణ పేదలను ఆదుకో వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ సీని యర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, నగర కమిటీ సభ్యురాలు లక్ష్మి, నారాయణ, సురేష్ పాల్గొన్నారు.

## ప్రమాదంలో రాజ్యాంగ లక్ష్యాలు : సీపీఐ

**విశాలాంధ్ర-తాడేపల్లి :** నరేంద్ర మోదీ ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14వ తేదీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వరకు సీపీఐ దేశవ్యాప్త ప్రచార ఆందోళన కార్యక్రమంలో భాగంగా బుధవారం తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, భగత్ సింగ్ చిత్రపటానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరపతయ్య, సీనియర్ నాయకులు మానికొండ డాంగే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రచార ఆందోళన కార్యక్రమాన్ని సీపీఐ సీనియర్ నాయకులు గుంటక సాంబిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ బడా కార్పొరేట్ సంస్థలకు మోదీ తొత్తుగా మారి ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా దోచిపెడుతున్నారని విమర్శించారు. దేశాన్ని కాపాడుకోవడం కోసం సామాజిక, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన రాజ్యాంగ పరిరక్షణ లక్ష్యంగా సీపీఐ ప్రచార జాత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత దేశం ఆర్థికంగా దివాలా తీసిందని విమర్శించారు. దేశ ప్రజల ప్రయోజనాల కంటే కార్పొరేట్ల ప్రయోజనాలే పరమావదిగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాలన సాగిస్తున్నారని విమర్శించారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో పేదలను మరింత పేదరికంలోకి నేడుతున్నారని మోదీ అధికారం చేపట్టిన నాటి నుంచి కార్మిక రైతు వ్యతిరేక పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం చేస్తానని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, మానికొండ డాంగే, మునగాల రామారావు, గుంటక సాంబిరెడ్డి, చిన్ని సత్యనారాయణ, కాసిం, భాష, శ్యామ్, ప్రశాంత్, అలీఫ్, రాజు తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నుంచి ప్రారంభమైన ప్రచార జాత బోసుబొమ్మ సెంటర్, ఉండవల్లి సెంటర్, ఉండవల్లి పంచాయతీ, పెనుమాక, ఎర్రబాలెం వరకు సాగింది.

## మహిళలపై నేరాలు నివారించేందుకు పకడ్బందీ రక్షణ చర్యలు

– జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, వసతి గృహాల్లో 18 సంవత్సరాలలోపు బాలబాలికలు, మహిళలపై నేరాలు నివారించేందుకు నిర్దేశించిన ముందస్తు భద్రత, రక్షణ చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌తో కలసి సంబంధిత శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో, వసతి గృహాల్లో ఉండే విద్యా ర్థుల భద్రత, రక్షణకు సంబంధించిన అంశాలను సంబ ంధిత అధికారులు, నిర్వాహకులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ ప్రవేశ మార్గాల వద్ద పర్యవేక్షణ కోసం సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. దీని వలన రాకపోకలు సాగించే వారి వివరాలు తెలుసుకోవటంతో పాటు, అనుకోని సంఘటనలు జరిగినప్పుడు విచారణకు ఎవిడెన్స్‌కు ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలోని అన్ని కళాశాల, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్‌ను పోలీస్, ఐసీడీఎస్, మున్సిపల్ అధికారులు ప్రత్యేక టీంగా ఏర్పడి తనిఖీలు నిర్వహించి నివేదికలు అందించాలన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు బాలబాలికలపై నేరాలు నియంత్రించడానికి ఘటన జరిగిన తర్వాత చర్యలు తీసుకునే కంటే ముందస్తుగానే కొద్దిపాటి జాగ్రత్త రక్షణ చర్యలతో నేరాలను నివారించ వచ్చన్నారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు వసతి గృహాలలో సీసీ టీవీ కెమెరాలు, పటిష్టంగా ప్రహరీ గోడలు, వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేసుకునేలా అధికా రులు చర్యలు తీసుకోవాలన్నారు. మైనర్ బాలికలు కనిపించకపోతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే వారిపై నేరాలు జరిగే లోపే పోలీసులు విచారణ చేసి కనిపెట్టే అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్‌కే ఖాజావలి, అడిషనల్ ఎస్పీ జీవీ రమణ మూర్తి, డీఎస్పీ సుబ్బారావు, ఆర్ఐఓ జీకే జుబేర్, డీఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మీ, డీఈఓ సీవీ రేణుకా, ఐసీడీఎస్ పీడీ కెవీహెచ్ఎస్ విజయలక్ష్మీ, విభిన్న ప్రతిభావంతులు ఏడీ సువార్త, ఏపీపీఎస్ఏ ప్రతినిధి ఎం.రవీంద్రబాబు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత

**విశాలాంధ్ర-గురజాల:** క్రీడలతో శారీరక సామర్థ్యంతో పాటు, మానసిక వికాసం సాధ్యమౌతుందని నారాయణ ఎడ్యుకేషనల్, రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షుడు లేళ్ళ కృష్ణ చెప్పారు. మండల పరిధి మాదుగుల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయం విద్యార్థులకు బుధవారం క్రీడా దుస్తు లను సొసైటీ ఆధ్వర్యంలో అందించారు. కృష్ణ మాట్లాడుతూ మంచి లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాకారం చేసుకొనేందుకు కృషి చేయాలన్నారు. ఎం ఈ వో ఎం. సాంబశివరావు, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, నాగేశ్వరరావు నాయక్, యాగంటి రామారావు, ఉల్లి నారాయణ, ఊరే కోటేశ్వరరావు, సీమోను, పెద్దబాబు, హుస్సేన్, సొసైటీ కార్యదర్శి వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించాలి

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** గుంటూరు చౌత్రలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి ఈఎండీపీ -2025 ఎగ్జిబిషన్ బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుంటూరు ఉప విద్యాశాఖాధికారి జి.ఏసురత్నం మాట్లాడుతూ విద్యార్థుల చిట్టి బుర్రలలో గట్టి ఆలోచనలు ఉంటాయని వాటికి పదును పెడితే బాల శాస్త్రవేత్తలు తయారవుతారని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల మధ్య ప్రాజెక్టుల పోటీలు నిర్వహించాలని అన్నారు. స్థానిక సమస్యలకు పరిష్కారాన్ని చూపే విధంగా వినూత్నమైన ప్రాజెక్టులను రూపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. సమాజ శ్రేయస్సు కోసం విద్యార్థులలో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించాలన్నారు. అత్యుత్తమ శాస్త్రవేత్త లుగా విద్యార్థులను తీర్చిదిద్దడం ఉపాధ్యాయులకు మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి గాను గుంటూరు జిల్లాలో 42 పాఠశాలలు ఎంపిక చేయబడ్డాయి. ఆ పాఠశాలలోని గైడ్ టీచర్ల ద్వారా 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి, అనంతరం పాఠశాల స్థాయిలో ఈఎండీపీ ఎగ్జిబిషన్లను నిర్వహించి, వాటిలో నుంచి ఉత్తమ 13 ప్రాజెక్టులను జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ద్వితీయ స్థానంలో నిలిచిన ముట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఉర్దూ డీఐ ఖాసిం, మండల విద్యాశాఖ అధికారి రాయల సుబ్బారావు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఆరాధ్య శర్మ, అకడమిక్ కోఆర్డినేటర్ అప్పారావు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితులను ఆదుకోండి : మనుబోలు

**విశాలాంధ్ర-ఏ కొండూరు :** చీమలపాడులో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ కొండూరు పరిసర ప్రాంత కిడ్నీ బాధితుల సమస్యలతోపాటు గంపలగూడెం మండల కిడ్నీ వ్యాధి బాధితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు తెలియజేశారు. బుధవారం ఉదయం మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం జనవాణిలో టిడ్కో చైర్మన్ శ్రీ వేములపాటి అజయ్ కుమార్ కు గంపలగూడెం మండల అధ్యక్షుడు చింతలపాటి వెంకటకృష్ణారావు,ఉపాధ్యక్షుడు జరబల రామకృష్ణతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు మనుబోలు శ్రీనివాసరావు తెలియజేశారు.. ఇదే సందర్భంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జల జీవన్ మిషన్ ద్వారా ఏ కొండూరు మండల పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధి బాధితులకు శుద్ధిచేసిన కృష్ణా జలాలు అందించే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జల జీవన్ మిషన్ పనులు శర వేగంగా జరుగుతున్నాయని, డి.ఎం.ఎఫ్టి . ద్వారా ట్యాంకర్ల ద్వారా తక్షణ తాగునీటి అవసరాల కోసం కృష్ణా జలాలు అందిస్తున్నట్లు డి ఎం ఎఫ్ టి ద్వారా 2025 జూలై వరకు ఏ కొండూరు మండలం కిడ్నీ ప్రభావిత ప్రాంతాల్లో కృష్ణా జలాలు అందజేయ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ., జల జీవన్ మిషన్ పథకాన్ని కేవలం ఏ కొండూరు మండల పరిసర ప్రాంతాలకే కాకుండా కిడ్నీ వ్యాధి బాధితులు ఉన్న గంపలగూడెం మండల పరిసర ప్రాంతాల్లోని నారికంపాడు, నారికంపాడు తండా, వినగడప, వినగడప తండా, అనుమల్లంక ,కనుమూరు, తదితర గంపలగూడెం మండల పరిసర ప్రాంతాల్లో కి విస్తరింప చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు, గంపలగూడెం మండలంలో కూడా కిడ్నీ వ్యాధి బాధిత ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీరు అంద చేయాలని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లినట్ల ఆయన తెలిపారు.అలానే గంపలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కిడ్నీ వ్యాధి బాధితుల కోసం అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, మరియు కట్లేరు పై హైలెవెల్ వంతెనను నిర్మించాలని ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు శ్రీనివాసరావు తెలిపారు.

## విద్య అనేది తరగని నిధి : కొమ్మారెడ్డి కిషోర్

**విశాలాంధ్ర-బంటుమిల్లి :** విద్య అనేది తరగని నిధి అని ,ఎవరు దొంగిలించలేని సంపద విద్య అని కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అన్నారు .స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కూల్ నందు విద్యను అభ్యసిస్తున్నా యు కె జి విద్యార్థులను ఒకటవ తరగతిలోకి ప్రమోట్ చేస్తూ పాఠశాల ఆవరణ నందు ప్రీ ప్రైమరి ఇంచార్జ్ పి వెంకట లక్ష్మి పర్యవేక్షణలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ విద్యార్థులనుద్దేశించి మాట్లడుతూ చిన్నారులకు ఆటపాటలతో విద్యను బోధిస్తే వారు ఉత్సాహంగా విద్య బోధనకు ఆకర్షితులౌతారన్నారు .చిన్నారుల సున్నిత హృదయాలలో విద్యను ఇష్టంతో చదివే విధంగా ఉపాధ్యాయులు ప్రేరేపించాలన్నారు .ఇటువంటి కార్యక్రమాల ద్వారా చిన్నారులు చదువుపై శ్రద్ద పెరుగుతుందన్నారు .అలాగె యు కె జి నుండి పదవ తరగతి వరకు వివిద రకాల పోటీలలో ,పరీక్షలలో అత్యంత ప్రతిభను కనబరచిన 177 మంది విద్యార్ధిని ,విద్యార్థులకు స్టార్ సర్టిఫికెట్స్ ,మెమెంటోలను అందజేశారు .అనంతరం చిన్నారుల విద్యాభివృద్దిని ఆకాంక్షిస్తూ ఆశిర్వదించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె ఎస్ వి జి శోభ ,ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు ,దాదాపు 400 మంది చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళేశ్వరస్వామి సేవలో కనకదుర్గ

**విశాలాంధ్ర-ఘంటసాల :** శ్రీకాకుళంలోని శ్రీకాకుళేశ్వరస్వామి ఆలయంలో ఆంధ్ర మహావిష్ణు స్వామి వారిని ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనక దుర్గ బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకుల నుంచి ప్రత్యేక ఆశీర్వచనాలను స్వీకరించారు. ఘంటసాల మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట కనకదుర్గ కూటమి శ్రేణులు ఘనంగా సత్కరించారు. రాష్ట్ర తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), మాజీ ఎంపీటీసీ సభ్యులు సీతారామరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, జనసేన నాయకులు కొండవీటి శ్రీనివాస్, గ్రామ జనసేన అధ్యక్షులు కొండవీటి నాని, కొండవీటి కృష్ణమూర్తి, నాగేశ్వరావు, దుర్గా నాని, జిళ్ళ శ్రీనివాస్, పులగం బాబీ తదితరులు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

**విశాలాంధ్ర-చల్లపల్లి :** ఇంటర్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ లో చల్లపల్లి మండలం రామానగరం శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపి బహుమతులు సాధించారు. ఒలింపియాడ్ రెండవ పరీక్షలో సిద్దెల శామ్యూల్ రాజ్, వేములపల్లి యువన్ కార్తికేయ, గణపరెడ్డి వేద వైష్ణవి, మత్తి తీక్షిక, గరికిపాటి రఘురాం, కొల్లిపర అక్షర, మార్పుల సూర్యకుమార్, మార్పుల సూర్యకిరణ్ రెడ్డి, మేకల యశస్వి పవన్‌కుమార్, డొక్కు నవనీత్ కృష్ణలు బంగారు పతకాలతోపాటు బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ డి.సురేష్ తెలిపారు. వీరితోపాటు మరో 50 మంది కన్సొలేషన్ బహుమతులు మొత్తం 174 మంది విద్యార్థులు పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారన్నారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ ఎం.మురళీకృష్ణ, రీజనల్ ఇన్ఛార్జి రాజేష్ బాబు , ప్రిన్సిపాల్ డి.సురేష్ లు అభినందించారు.

## నేటి నుంచి గుడ్లవల్లేరు పాలిటెక్నిక్‌లో ఉచిత పాలీసెట్ కోచింగ్

**విశాలాంధ్ర-గుడ్లవల్లేరు:** స్థానిక గుడ్లవల్లేరు ఏ.ఏ. ఎన్.ఎం అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ పాలిటెక్నిక్ లో పాలిసెట్-2025 ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తోంది. ఈ శిక్షణ ఏప్రిల్ 3, 2025 నుండి ప్రారంభమౌతుంది కావున పదో తరగతి పరీక్షలు రాసిన గుడ్లవల్లేరు పరిసరప్రాంత విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. రాజశేఖర్ తెలిపారు. ముందుగా నమోదు చేసుకున్న విద్యార్థులకు మాత్రమే శిక్షణలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఈ శిక్షణలో గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం వంటి ముఖ్య విషయాలపై పాఠాలు బోధించబడతాయి. అలాగే ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇవ్వబడును, స్టడీ మెటీరియల్ కూడా అందించబడుతుందని ఆయన అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం గురించి మరిన్ని వివరాలను తెలుసుకోవాలంటే మా కళాశాలకు వచ్చి వివరాలు తెలుసుకోవచ్చని లేదా క్రింది ఫోన్ నంబర్లలో 7997508931, 7997132636 సంప్రదించవలెనని తెలిపారు. పాలిటెక్నిక్ విద్య ద్వారా విద్యార్థులు పిన్న వయస్సులోనే ఉపాధి అవకాశాలు పొందవచ్చని, కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ భవిష్యత్తు కోసం పాలిసెట్ ప్రవేశ పరీక్షకు సన్నద్ధం కావాలని ఈ సందర్బంగా ఎన్.రాజశేఖర్ తెలియజేసారు. అదే విధంగా పాలిసెట్ 2025 ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 30, 2025న రాష్ట్రవ్యాప్తంగా 61 పట్టణాలలోని 410 పరీక్ష కేంద్రాలలో నిర్వహించబడుతుంది. ఈ పరీక్షకు సుమారు 1,50,000 మంది విద్యార్థులు హాజరవుతారని అంచనా. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే OC, BC విద్యార్థులు రూ.400, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.100 ప్రవేశ రుసుము సమీపంలోని నెట్ సెంటర్లలో లేదా అధికారిక వెబ్సైట్ https://polycetap.nic.in ద్వారా ఏప్రిల్ 15 సాయంత్రం 5 గంటల లోపు మాత్రమే చెల్లించే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ వివరించారు.

## పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**విశాలాంధ్ర-చల్లపల్లి :** పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించటం ద్వారా జీవితంలో స్థిరపడేందుకు మార్గం సుగమం చేసుకోవాలని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్లు డా. వేములపల్లి సురేష్ - రోజా దంపతులు అన్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ ఐవీఎం ఆధ్వర్యంలో 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదివే 220 మంది వివిధ తరగతులకు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్, విద్యాసామాగ్రిని అందచేశారు. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐవీఎం ప్రతినిధులు పి.రాజేష్, వేములపల్లి విజయ,స్విటిన్, సోఫి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే

**విశాలాంధ్ర-విజయవాడ:** నగరంలోని వీరమాచనేని పద్దయ్య సిద్దార్థ పబ్లిక్ స్కూల్లో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ మండవ బసవేశ్వరరావు హాజరై మాట్లాడుతూ తాను కూడా సిద్దార్థ విద్యార్థినేనని, పి బి సిద్దార్థ కళాశాల లో విద్యాభ్యాసం చేశానని అలాగే తమ పిల్లలు కూడా ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేశారని తెలిపారు. .గతంలో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి పోటీ ప్రపంచంలో ఆధునిక సాంకేతిక రంగాలలో ప్రతిభ కనబరచి విజయాలను సాధించాలని చిన్నారులని ప్రోత్సాహించాలి అని తల్లిదండ్రులని, ఉపాధ్యాయులని కోరారు. యూ. కె. జి చిన్నారులకు ప్రశంసా పత్రాలను, సర్టిఫికెట్ లను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎల్. కె. జి చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ సురెడ్డి విష్ణు , ప్రిన్సిపాల్ మేడా సీతారామయ్య , వైస్ ప్రిన్సిపాల్ రోజ్ మేరీ , హెడ్ మిస్ట్రెస్ సీ హెచ్ జయలక్ష్మి, ఉపాధ్యాయినులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు

**విశాలాంధ్ర-చల్లపల్లి :** బీసీ వార్షిక ప్రణాళికలో భాగంగా బీసీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు బుధవారం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుల పరిశీలన, ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉదయం మండల పరిధిలోని ఆముదార్లంక, నడకుదురు, పురిటిగడ్డ, వెలివోలు, యార్లగడ్డ, పాగోలు, వక్కలగడ్డ, మాజేరు, మంగళాపురం గ్రామాల పరిధిలోనూ, మధ్యాహ్నం నుంచి లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని దరఖాస్తుదారులకు ఎంపీడీవో ఏవి.రమణ బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు చేశారు. 10 గ్రామాల పరిధిలో మొత్తం 270 మంది దరఖాస్తుదారుల్లో 209 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎంపీడీవో ఏవి. రమణ అధికారులు, బ్యాంకు మేనేజర్లు తూము ప్రసన్న, వెంకట్, ఎం.కృష్ణసాయి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.